



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
శనివారం | 2 ఆగస్టు 2025 | పేజీలు 8







# సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు

## సమర్ధవంతంగా నిర్వహించేలా అధికారులు, సిబ్బందికి ఎస్పీ బ్రీఫింగ్ - విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్, ఎస్పీ ఆదేశాలు





దర్శి, మేజర్‌న్యూస్ం అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం దర్శి మండలం తూర్పువీరాయపాలెం విచ్చేయుచున్న నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎస్పీ దామోదర్ తెలిపారు. విధుల్లో పాల్గొనబోయే అధికారులు, సిబ్బందితో పిటిఎస్ ఫంక్షన్ హాలులో బ్రీఫింగ్ సమావేశాన్ని నిర్వహించి బందోబస్తు విధులపై దిశానిర్దేశం చేశారు. ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యక్రమం ప్రారంభం నుంచిముగిసే వరకు బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. హెలీప్యాడ్ నుంచి ప్రజా వేదిక ప్రాంతం వరకు, సీఎం కాన్వాయ్ వచ్చే సమయంలో అత్యంత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. హెలీప్యాడ్, విఐపి రూట్ బందోబస్తు, ప్రజా వేదిక, కార్యకర్తల సమావేశం, పార్కింగ్ ప్రదేశాలలో భద్రతాపరమైన అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అవసరమైన చోట్ల బారికేడ్లను ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సిబ్బంది తమకు కేటాయించిన పాయింట్ల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. బయట నుంచి వచ్చే వాహనాలు కేటాయించిన స్థలాలలోనే పార్కింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీఎం కాన్వాయ్ మార్గంలో ఏర్పాటు చేసిన రూట్ మార్గం వద్ద జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా తమ విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ముఖ్యమంత్రి కాన్వాయ్ ట్రయిల్ రన్ నిర్వహించారు. భద్రతా ఏర్పాట్లను పరిశీలించి హెలీప్యాడ్ నుండి ప్రజా వేదిక జరిగే ప్రాంతం వరకు నిర్వహించిన కాన్వాయ్ ట్రయిల్ రన్‌ను పర్యవేక్షించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ వచ్చేటప్పుడు బందోబస్త్ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, కాన్వాయ్ వెళ్లే మార్గంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా స్పెషల్ పార్టీ, పోలీసు బృందాలు, పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. కాన్వాయ్ ప్రారంభం నుంచి పూర్తయ్యేంత వరకూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా బందోబస్త్ విధులు నిర్వహిస్తూ సీఎం పర్యటనను విజయవంతంగా పూర్తి చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ వెంట దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, మార్కాపురం డిఎస్పీ యు.నాగరాజు, కనిగిరి సాయిఈశ్వర్ యశ్వంత్, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్పీ ఇన్‌స్పెక్టర్ రాఘువేంద్ర, దర్శి సిఐ రామారావు, త్రిపురాంతకం సిఐ అసాం, సిఐలు, ఎస్ఐలు ఉన్నారు.















# సీఎం పర్యటనకు సర్వం సిద్ధం

**నేడు వీరాయపాలెంకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాక - 'అన్నదాత సుఖీభవ' పథకం ప్రారంభం**

**రైతుల ఖాతాల్లో తొలి విడత నగదు జమ - ఏర్పాట్లను పూర్తి చేసిన అధికార యంత్రాంగం**

**ప్రతి హామీని అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం**

**ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు గొట్టిపాటి, స్వామి, ఎమ్మెల్యే కందుల, ఉగ్ర, ముత్తుముల, గొట్టిపాటి లక్ష్మీ**

దర్శి, మేజర్‌న్యూస్ : ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని వీరాయపాలెంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. శనివారం జరగనున్న సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను సహచర మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. హెలీప్యాడ్, సభా ప్రాంగణం ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి గొట్టిపాటి అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్ మీడియాతో మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కూడా ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లను పెంచినట్లు గుర్తు చేశారు. దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ఎంతమంది




విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం నిధులను జమ చేశామని వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. అంతే కాకుండా నేడు రాష్ట్ర వ్యాప్తంగా స్పౌజ్ కేటగిరీ కింద కొత్తగా లక్ష వితంతు పింఛన్లను పంపిణీ చేశామన్నారు. అదే విధంగా రేపు ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతుల ఖాతాల్లో మొదటి విడతలో భాగంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో మొత్తం రూ.7 వేలు చొప్పున జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. మంత్రి స్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమ ప్రభుత్వమని, రైతుల కోసం రైతుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం అన్నారు. అందుకే ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకాన్ని దర్శిలో ముఖ్యమంత్రి ప్రారంభించడం మరోసారి రైతుల పక్షపాత ప్రభుత్వంగా నిరూపణ అయ్యిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులను గాలికి వదిలేశారని, నేడు రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. బర్లీ రైతులను ఆదుకోవడం, మిర్చి రైతుల ఆదుకోవడం, ధాన్యం బకాయిలు విడుదల చేయడం సకాలంలో సాగునీరు అందించడం రైతుల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. దర్శి నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటన రైతుల పథకం అమలు ఇక్కడ నుంచి ప్రారంభం కావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.






సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల







స్వాగతం... సుస్వాగతం
దర్శి నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు
అందిస్తున్న రైతు బాంధవ్యులు, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు
గౌ॥ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు
నేడు దర్శిలో "అన్నదాత సుఖీభవ" పథకాన్ని
ప్రారంభించేందుకు విచ్చేయుచున్న శుభ సందర్భముగా
మా హృదయపూర్వక స్వాగత సుమాంజలులు
పుల్లలచెరువు సత్యనారాయణ (చిన్న)
దర్శి పట్టణ అధ్యక్షులు
అంబటి గోవిందరెడ్డి
తెలుగురైతు అధ్యక్షులు, దర్శి
గుర్రం బాలకృష్ణ
తెలుగుయువత అధికార ప్రతినిధి, దర్శి
సానె సుబ్బు
తెలుగుయువత నాయకులు, దర్శి
మారెళ్ళ వెంకటేశ్వర్లు
దర్శి మండల అధ్యక్షులు
అంబటి చిన్న వెంకటేశ్వరరెడ్డి
రెడ్డి సంఘం రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి
మార్తాల యల్లమందరెడ్డి
టిడిపి నాయకులు, పాపిరెడ్డిపాలెం
కర్నా శ్రీను
మాజీ ఏ.యం.సి. వైస్ చైర్మన్, దర్శి
కాకర్ల మల్లిఖార్జునరావు
తెలుగుయువత నాయకులు, తాతాచింతల
పోకూరి నారాయణస్వామి
తెలుగుయువత నాయకులు

## దేశంలో సేంద్రియ వ్యవసాయం పెంపు చర్యలేవి

### పార్లమెంట్‌లో ఎంపి మాగుంట ప్రశ్న



ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశంలో సేంద్రీయ వ్యవసాయం పెంపుకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దేశం, ఆంధ్రప్రదేశ్‌లో సేంద్రీయ వ్యవసాయం ప్రోత్సహించి పెంపుచేయుటకు ప్రభుత్వ పథకాలు, నిధుల వినియోగం, ప్రయోజనాలు, ప్రోత్సహాలు, లబ్దిదారుల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయక మంత్రి రాంనాథ్ ఠాకూర్ వివరించారు. దేశంలో సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించి, పెంపుచేయుటకు కేంద్రం అన్ని రాష్ట్రాలలో పరంపరాగత్ కృషి వికాస్ యోజన పథకాన్ని ఈశాన్య రాష్ట్రాలలో మిషన్ ఆర్గానిక్ వాల్యూ చైన్ డెవలప్మెంట్ పథకాన్ని రాష్ట్రాల ద్వారా అమలుచేయుచున్నదని, సేంద్రీయ వ్యవసాయంలో నిమగ్నమైన రైతులకు ఉత్పత్తి నుండి మార్కెటింగ్ వరకు అన్నిటా మద్దతు ఇవ్వడం,ముఖ్యంగా చిన్న, సన్న కారు రైతులకు సేంద్రియ క్లస్టర్లు, సమూహాలు ఏర్పాటుకు పరంపరాగత్ కృషి వికాస్ యోజన పథకం క్రింద రైతులకు పంట, సేంద్రీయ ఎరువు ఉత్పత్తుల కొరకు హెక్టారుకు రూ.15,000 ఈశాన్య రాష్ట్రాలలో మిషన్ ఆర్గానిక్ వాల్యూ చైన్ డెవలప్మెంట్ పథకం క్రింద రైతు ఉత్పత్తి సంస్థల ఏర్పాటుకు రైతు ఉత్పత్తులకు 3 సంవత్సరాలకు రూ. 46,500 ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. 2020-21 నుండి 2024-25 వరకు పరంపరాగత్ కృషి వికాస్ యోజన పథకం క్రింద రూ.17,461 లక్షలు కేటాయించగా, రూ.13,775 లక్షలు విడుదలయ దేశం మొత్తంలో 15,07,904 హెక్టార్లలో 25,38,711 రైతులు సాగుచేయగా ఆంధ్రప్రదేశ్‌లో 3,60,805 హెక్టార్లలో 7,46,976 రైతులు సాగుచేశారని మిషన్ ఆర్గానిక్ వాల్యూ చైన్ డెవలప్మెంట్ పథకం క్రింద రూ.1,23,170 లక్షలు కేటాయించగా, రూ.82,268 లక్షలు విడుదలయి ఈశాన్య రాష్ట్రాలలో 17,42,793 హెక్టార్లలో 28,07,911 మంది రైతులు సాగుచేశారని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## పోల్లా నరసింహారావును పరామర్శించిన ఎమ్మెల్యే కందుల, నాయకులు



పొదిలి,మేజర్‌న్యూస్:టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పోల్లా నరసింహారావు ఇటీవల ఆరోగ్యంతో బాధపడుతూ ఒంగోలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పొదిలికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న మార్కాపురం సభ్యులు కందుల నారాయణరెడ్డి శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పొల్లాను పరామర్శించిన వారిలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరి కుంట్ల అనిల్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మొహమ్మద్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు,జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్, కొనకన మెట్ల మండల టిడిపి అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, టెంట్ హౌస్ రాము, తానికొండ వెంకట్రావు, మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## నూతన పించన్లను పంపిణీ చేసిన సానికొమ్ము

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టమ్మకంగా చేపట్టిన నూతన పెన్షన్ల పంపిణి కార్యక్రమను శుక్రవారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మండలం లోని నాగంపల్లి గ్రామంలో చిన్నారికట్ల సొసైటీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నూతన పించన్లను అమలు చేసిందన్నారు. కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.









# ప్రజా సంక్షేమానికి పెద్దపీట

- రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు
- అర్హులందరికి కొత్త పించన్లు
- సంక్షోభంలో కూడా ఆగని సంక్షేమం
- 15 నుంచి 'మహిళలకు ఉచిత బస్' పథకం ప్రారంభం
- ఎన్టీఆర్ భరోసా పించన్లు పంపిణీలో మంత్రి డా. డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీలో భాగంగా శుక్రవారం ఉదయం సింగరాయకొండలో మంత్రి డా డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పర్యటించి మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారుల ఇంటి వద్దకే పండుగ వాతావరణంలో పింఛన్లు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలలో మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ ఈ రోజు నుంచి రాష్ట్రంలో కొత్తగా లక్షా 8వేల 206 మందికి స్పౌజ్ పింఛన్లు అందిస్తున్నామన్నారు. జిల్లాలో 5 వేల 174 మందికి కొండపి నియోజక వర్గంలో 799మందికి, సింగరాయకొండ మండలంలో 157 మందికి, ఈ పంచాయతీ సచివాలయం పరిధిలో 52 మందికి స్పౌజ్ పింఛన్లు ఇస్తున్నట్లు మంత్రి వివరించారు. స్థానిక ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నెలలో మూడు హామీలు అమలు చేస్తున్నామని తెలిపారు. 2019 నుంచి నిలిచిపోయిన స్పౌజ్ పింఛన్లను ఈ నెల నుంచి ఇస్తున్నామన్నారు. రేపు దర్శిలో ముఖ్యమంత్రి అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. ఈ నెల 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు హామీ అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, సింగరాయకొండ తహసిల్దార్ పుల్లారావు, ఎంపిడిఓ కృష్ణారావు, మండల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా నూతన పెన్షన్‌ల పంపిణీ

### పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందుల



పొదిలి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం నూతన పెన్షన్ పంపిణీకి శుక్రవారం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా దర్శి రోడ్డులో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చేతుల మీదుగా నూతన పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కుటుంబ యజమాని చనిపోతే భార్య కు పెన్షన్ రావాలంటే కాళ్ళకున్న చెప్పులు అరిగిపోయేలా తిరగాల్సి వచ్చేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మంజూరు చేసి వారిని ఆదుకుంటుందన్నారు. అలాగే రైతులకు చేదోడుగా అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దర్శి వస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు, ఏఎంసీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మొహమ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, టెంట్ హౌస్ రాము,ముని శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వితంతు పెన్షన్ల పంపిణీ

### కూటమి ప్రభుత్వం సంక్షేమ దిశగా అడుగులు

### టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాలలోని మేజర్ పంచాయతీ కార్యాలయంలో 81 మందికి నూతన వితంతు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రగొండ పాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. రాష్ట్రం లక్షల కోట్ల అప్పుల భారంలో ఉన్నప్పటికీ, ప్రజల జీవన ప్రమాణాలను ఉన్నతం చేయడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక, తెలుగుదేశం టి.ఎన్.టియు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, జనసేన అధ్యక్షులు కేతి వెంకట మురళి, మైనార్టీ నాయకులు ఎస్కే మాబు, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, చంటి, ఎస్కే మంజూరు, కొప్పుల వెంకటసుబ్బారెడ్డి, గాలి తాతి రెడ్డి, మాజీ జంగిలి పిచ్చయ్య, తంగిరాల చెన్నారెడ్డి, కటికల దానం, ఎలకపాటి చెంచయ్య, పంచాయతీ సెక్రెటరీ శివ కోటేశ్వరరావు, గ్రామ సచివాలయం సిబ్బంది, కూటమినాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంగులూరులో పెన్షన్ పంపిణీ చేసిన టిడిపి నాయకులు



పంగులూరు, మేజర్‌న్యూస్: వృద్ధులు వికలాంగులకు అండగా ఉండడం కోసం దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో అత్యధికంగా పింఛన్లు పంపిణీ చేస్తున్నారని మండల నాయకులు రావూరి రమేష్, బాచిన చౌదరి బాబు అన్నారు. మండల కేంద్రము పంగులూరులోని పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని సచివాలయ సిబ్బందితో కలసి ఇంటింటికి పింఛన్ పంపిణీ చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రావూరి రమేష్, బాచిన చౌదరి బాబు, చిలుకూరి నాగేశ్వరరావు, వడ్డెంపూడి శ్రీకాంత్ , పంచాయతీ సెక్రటరీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## పెన్షన్లు పంపిణీ చేసిన తెదేపా నాయకులు

పంగులూరు, మేజర్‌న్యూస్: దేశంలో ఏ రాష్ట్రంలో లేనంతగా పెన్షన్లను కూటమి ప్రభుత్వం అందజేస్తూ, పేద ప్రజలకు అండగా నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు అన్నారు. ముప్పవరం గ్రామంలోని పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో పార్టీ నాయకులు పాల్గొని ఇంటింటికి వెళ్లి ఫింక్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఏవో సుబ్బారెడ్డి, సెక్రటరీ జానీ బేగం, మాజీ జడ్పీటీసీ సభ్యులు కుక్కపల్లి ఏడుకొండలు, గరిమిడి జగన్మోహన్రావు, అద్దంకి నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు, బిసి సాధికార సమితి కమిటీ సభ్యులు దాసరి హనుమంతరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు వేల్పుల మరియదాసు, ప్రధాన కార్యదర్శి కుక్కపల్లి నరేష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 2 ఆగస్టు 2025



# ఇంటింటికి పింఛను పంపిణీలో మంత్రి అనగాని







రేపల్లె, మేజర్‌న్యూస్: సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సుపరిపాలనకు తొలి అడుగు పడిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని పెనుమూడి, పట్టణంలోని 22వ వార్డులు శుక్రవారం నూతనంగా మంజూరైన పింఛన్లను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత ప్రజాసేవలో అనే కార్యక్రమం ద్వారా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి కూటమి పార్టీ శ్రేణులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందజేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,92000 నూతన పింఛను లు మంజూరయ్యాయని, బాపట్ల జిల్లా వ్యాప్తంగా 4322 నూతన పింఛన్లు మంజూరు చేసిన చెప్పారు. ఇప్పటికే ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్లను రూ.4000 రూపాయలు తల్లికి వందనం పథకం ద్వారా ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లి ఖాతాల్లో రూ.15000 రూపాయలు జమ చేశామన్నారు. మహిళలకు దీపం పథకం క్రింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తున్నామని చెప్పారు. డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ జరుగుతుందని, పోలీస్ శాఖలో నియామకాలు చేపట్టామని చెప్పారు. ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో నిరుపేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ పునర్దరించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆర్డిఓ రామలక్ష్మి, తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు,డి ఎస్ పి ఆవుల శ్రీనివాసరావు,కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురళీధర్ రావు, మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, పట్టణ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక రామకృష్ణ, రేపల్లె రామాంజనేయులు, చెరుకుపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు పొలిటికల్ మేనేజర్ కుమార్ స్వామి,మంత్రి వ్యక్తిగత సహాయకులు ధర్మ తేజ, మీడియా కోఆర్డినేటర్ వేమూరి అజయ్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంలో బీసీలకు అధిక ప్రాధాన్యత

రేపల్లె, మేజర్‌న్యూస్: స్వాతంత్ర ఉద్యమంలో జైలు జీవితం గడిపిన ఉద్యమకారుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ అని పిలిపించుకున్న గొప్ప మహోన్నతమైన వ్యక్తి గౌతు లచ్చన్న అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన గౌతు లచ్చన్న కాంస్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం మంత్రి అనగాని మాట్లాడుతూ దేశం కోసం గౌతు లచ్చన్న చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఒకసారి ఎమ్మెల్సీగా మంత్రిగా సుదీర్ఘ కాలం చట్టసభల్లో ప్రజా గొంతుకై ప్రాతినిధ్యం వహించారు అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షు లు గాదె వెంకటేశ్వరరావు,చెరుకుపల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు, కేసన రామకృష్ణ, పొలిటికల్ మేనేజర్ కుమారస్వామి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక రామకృష్ణ ,మండల పార్టీ అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, నిజాంపట్నం నగరం జడ్పీటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, మాన్యం నాగమణి, తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పింఛన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేగేశన

కర్లపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల కర్లపాలెం మండలం ఎం.వి రాజుపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు నూతన పెన్షన్ లు పంపిణీ చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ గ్లోరియా,ఇంచార్జి ఎంపీడీఓ ఐనంపూడి శ్రీనివాసరావు,కార్యదర్శి సునీత, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షుడు ఏపూరి భూపతిరావు,కట్టా సుజాత,జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్,వసంత రెడ్డి , వేణుగోపాల్ రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి, జనసేన పార్టీ మండలం అధ్యక్షుడు శ్రీకృష్ణ , తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలు తెలిసిన ఏకైక నాయకుడు చంద్రబాబు

దర్శి, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించే ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని దర్శిని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గుత్తిపాటి లక్ష్మీ అన్నారు. దర్శి ఎంపీడీఓ ఆఫీస్ నందు నూతనంగా మంజూరైన సామాజిక భద్రత వితంతు పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని దర్శి మండల కేంద్రం ఎంపీడీఓ ఆఫీస్ నందు నిర్వహించారు. కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా దర్శి టిడిపి ఇంచార్జ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ హాజరై లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మున్సిపల్ కమిషనర్ మహేష్, ఎంపీడీఓ, సచివాలయం సిబ్బంది, మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా కౌన్సిలర్లు,నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

- రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- జల హారతి ఇచ్చిన మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోనే కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ,రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నదని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం వెల్లటూరు ఛానల్ భట్టిప్రోలు మెయిన్ డ్రెయిన్ పై రూ.10.75 కోట్లతో నిర్మించిన నూతన ఆక్విడెక్ట్ ను జిల్లా కలెక్టర్ వెంకట మురళి,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు మరియు అధికారులతో కలిసి మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ వెల్లటూరు ఛానల్ నుంచి నగరం, చెరుకుపల్లి,నిజాంపట్నం, రేపల్లెలోని కొంత ప్రాంతం మరియు వేమూరు నియోజకవర్గ జీవాధారమైన, భట్టిప్రోలు మెయిన్ డ్రైన్ పురాతన కాలంనాటి ఆక్వాడెక్ట్ కూలిపోవడంతో సాగునీరు అందని పరిస్థితి నెలకొందన్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు క్రాప్ హాలిడే ప్రకటించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో అడిగిన వెంటనే వెల్లటూరు ఆక్విడెక్ట్ నిర్మాణానికి రూ.10.75 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రైతులు పంట నష్టపోకుండా నూతన ఆక్విడెక్ట్ నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేయించి ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ ఆక్విడెక్ట్ తో 10వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని మంత్రి పేర్కొన్నారు. తీరప్రాంతాలైన రేపల్లె,వేమూరు నియోజకవర్గం సస్యశ్యామలం చేసి, చివరి యకరా వరకు సాగునీరు అందించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం వెల్లటూరు ఛానల్ కు నీటిని వదలిన మంత్రి సత్య ప్రసాద్,ఎమ్మెల్యే ఆనందబాబు,కలెక్టర్ వెంకట మురళీలు జల హారతిని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాగునీటి శాఖ అధికారులు,ప్రాజెక్టు కమిటీ, సాగునీటి సంఘ కమిటీ సభ్యులు,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పేదలకు కొండంత అండ



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం పేదలకు కొండంత అండగా నిలుస్తుంది అని మద్దులూరు మాలకొండయ్య అన్నారు. చీరాల మండలం దేవాంగపురి గ్రామా పంచాయితీ, అయోధ్యనగర్‌లో అధికారులు, సిబ్బందితో కలిసి చీరాల ఎమ్మెల్యే లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా పింఛను అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదరికం లేని సమాజమే కుటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. సంపద సృష్టించి, పేదలకు పంచుతామని వెల్లడించారు. గత ప్రభుత్వం చేసినట్లు అబద్ధాలతో కాలం గడపబోమని కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడమే ధ్యేయంగా పని చేస్తామని వివరించారు. 'ఆర్థిక అసమానతలు లేని సమాజ స్థాపనకు కూటమి సర్కార్ పీ4 కార్యక్రమం ద్వారా శ్రీకారం చుట్టిందన్నారు. ఇదే క్రమంలో గత వైసీపీ ప్రభుత్వంపై ఎమ్మెల్యే కొండయ్య నిప్పులు చెరిగేరు. ఈ కార్యక్రమంలో చీరాల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్, కూటమి నాయకులు అధికారులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే కందుల

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మార్కాపురం మండలంలోని తూర్పుపల్లి గ్రామం, కొనకనమిట్ల మండలంలోని కొనకనమిట్ల గ్రామంలో, పొదిలి పట్టణంలోని 238వ బూత్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యుల మాట్లాడుతూ గత పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని అయినా ఇచ్చిన మాట కట్టుబడి పార్టీలు కులాలకతీతంగా వృద్ధులకు, వితంతువులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు, తల సేమియా కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పదివేల రూపాయలు, సంపూర్ణ వికలాంగులకు 15వేల రూపాయలు పెన్షన్లు ప్రతి నెల ఒకటవ తేదీనే వారి ఇంటికి వెళ్లి అధికారులు ప్రజాప్రతినిధులు అందిస్తున్నారని అన్నారు. తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలు ఉన్నా వారందరికీ వారి తల్లి అకౌంట్లో డబ్బులు జమ చేశామని, సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు.




స్వాగతం... సుస్వాగతం
దర్శి నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు
అందిస్తున్న రైతు బాంధవ్యులు, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు
గౌ॥ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు
నేడు దర్శిలో "అన్నదాత సుఖీభవ" పథకాన్ని
ప్రారంభించేందుకు విచ్చేయుచున్న శుభ సందర్భముగా
మా హృదయపూర్వక స్వాగత సుమాంజలులు
వడ్లమూడి వెంకటాద్రి
తెలుగుదేశం పార్టీ నాయకులు
వడ్లమూడి వెంకటేశ్వర్లు
తెలుగుదేశం పార్టీ నాయకులు
వైస్ యం.పి.పి., దొనకొండ

# ఆగస్టులో రెండు పథకాలు: ఎమ్మెల్యే కొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: ఈ నెల 2 తేదీన అన్నదాత సుఖీభవ పథకం, ఆగస్టు 15వ తేదీన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమలకు సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే మాలకొండయ్య అన్నారు.చీరాల మున్సిపాలిటీ 21వ వార్డులో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగులో ఎమ్మెల్యే మాలకొండయ్య, యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఏడాది పాలనలో వృద్ధులకు పింఛన్ రూ.4 వేలకు పెంపు, తల్లికి వందనం, దీపం, మెగా డీఎస్సీ వంటి హామీలు ప్రతిష్టాత్మకంగా అమలు చేశామన్నారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి పని చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ నైతిక మద్దతు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. మరో పక్క అభివృద్ధిలో కూడా రాష్ట్రం పరు గులు పెడుతుందని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కౌతవరపు జనార్దన్ రావు, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు వైస్ చైర్మన్ పొత్తూరు సుబ్బయ్య, కమిషనర్ అబ్దుల్ రసీద్, మెప్మా సిటీ మేనేజర్ డీసీహెచ్ కొండయ్య, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## తల్లిపాల వారోత్సవాలు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామాలలో గల అంగన్వాడీ కేంద్రాలలలో ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నారెడ్డిపల్లి గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రం వద్ద తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లులకు తల్లి పాల వల్ల బిడ్డలకు ఎంతో శ్రేయస్కరం అని బిడ్డ ఆరోగ్యానికి కూడా మంచిది అని ఎన్నో పోషకాలు తల్లి పాలలో ఉన్నాయని తెలిపారు. పిల్లల ఎదుగుదలకు పోషక ఆహారం తప్పని సరి అని పోషకాలు లభించే ఆకు కూరలు, తృణధాన్యాలు, పాలు గుడ్లు ద్వారా మంచి పోషకారం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, ఆయాలు పాల్గొన్నారు.

## శ్రీ కంచి కామాక్షమ్మ వారికి శ్రావణమాస పూజలు





భట్టిప్రోలుమేజర్ న్యూస్ మండల కేంద్రమైన భట్టిప్రోలు లో శ్రావణమాసం 8వ రోజు శుక్రవారం ఆలపాటి ఉపేంద్ర-సునీత దంపతుల గృహంలో శుక్ర వారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి ఆధ్వర్యంలో శ్రీ కామాక్షి అమ్మవారి కి అర్చన మరియు పాదారవింద శతకము,చంద్ర శేఖర అష్టకం పారాయణ ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ శ్రావణమాసం మహాలక్ష్మి అమ్మవారికి ప్రీతికరమైన రోజులు,అందునా శుక్రవారం మహాలక్ష్మి అమ్మవారి పూజలో ప్రత్యేకత ఉందన్నారు. ప్రతి ఇల్లాలు సౌభాగ్యం మరియు సిరి సంపదలతో కలిగి ఉండాలని, అంతేకాక ఆయురారోగ్యాలు అమ్మ ప్రసాదించాలని కోరుకుంటున్నామన్నారు. మహాలక్ష్మి అమ్మవారు ఐదు స్థానాల్లో ఉంటుందన్నారు. ఒకటి గోవు యొక్క వెనుక భాగము. రెండు పద్మము,మూడు ఏనుగు కుంభస్థలం,నాలుగు సుహాసిని పాపట సింధూరం,ఐదు మారేడు దళం. మారేడు దళంలో శివార్చనలో ఉపయోగించేటప్పుడు పై భాగము పడితే లక్ష్మీ కటాక్షం, బోర్ల పడితే సరస్వతి కటాక్షం కలుగుతుందని ఆమె తెలిపారు.అందరికీ అమ్మ కటాక్షం కలగాలని కోరుకుంటూ అమ్మని వేడుకుంటున్నామని అరుణ కుమారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాటూరు గృహలక్ష్మి,మద్దుల నలిని, తూనుగుంట్ల శ్రీవాణి, ఆలపాటి ఉష తూనుగుంట్ల లక్ష్మీపార్వతి, గౌతమి, సుజాత,కన్యాకుమారి కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.



## వంద మందికి నేత్రవైద్య పరీక్షలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం కొత్తనందయపాలెం గ్రామంలోని రామాలయం వద్ద రెడ్డి సేవా మిత్ర ఆధ్వర్యంలో ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రేపల్లె కంటి ఆసుపత్రి వైద్యులు కిషోర్ పాల్గొని 100 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించారు. శుక్లాల పరీక్షలకు అవసరమైన వారిని రేపల్లె వైద్యశాలకు వాహనంలో తీసుకెళ్లి ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు రావి రాంబాబు రెడ్డి,డి.వెంకటేశ్వరరెడ్డి,శవనం శివశంకర్ రెడ్డి, రావి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కిమీలేయర్ ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ నిరసన



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మున్సిపాలి టీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కిమీలేయర్ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈనెల 1న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన సందర్భంగా శుక్రవారం నిరసన తెలియజేసిన మాల సంఘాల నాయకులు ఈ సందర్భంగా అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదలవాడ బాల గురవయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నయని కలిసి ఉన్న ఎస్సీలను విభజించడం సమంజసం కాదని అన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా మాలల జేఏసీ ఉపాధ్యక్షులు కలవకూరి శాంతరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని రాజకీయ పార్టీలన్నీ అన్ని కుల సంఘాలు మాలలపై కుట్రాలు పన్ని మాలలు అభివృద్ధి చెందారని మాలలు మేధావులని మాలలను అణిచివేయాలనే ధోరణితో వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత మాల సంఘాల జేఏసీ కన్వీనర్ యరజాల బాల నారాయణ, రిటైర్డ్ పీఈటి ఉపాధ్యాయులు పాపబత్తిని నారయ్య, జేఏసీ నాయకులు స్వర్ణ యానాది, ఉమ్మడి ప్రకాశం జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శి కొటికల బాలబాదుర్ల, రిటైర్డ్ లైన్ ఇన్స్పెక్టర్ మురారి వెంకటేశ్వర్లు, కొండారెడ్డిపల్లి ఎంపీటీసీ, హనుమంతుడిపాడు వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభా రాజు, పాపాబత్తిని అంజి, పగడాల చక్రి, వేము యంకయ్య, జొన్నలగడ్డ చిన్న వెంకటయ్య, జొన్నలగడ్డ ధర్మేందర్, లింగంగుంట్ల చెన్నకేశవులు, రిటైర్డ్ పోస్టాస్టర్ కుడారి కొండయ్య, నోసిన రోశయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు పండిటి చిన్న కొండయ్య, పలుకూరి భాస్కర్, కుందుర్తి వెంకటేశ్వర్లు, కోంద్రు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన పెన్షన్లు పంపిణీ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: నూతనంగా మంజూరైన పెన్షన్లను జిల్లా వ్యాప్తంగా నూరుశాతం పంపిణీ చేస్తున్నట్లు జిల్లా పంచాయతీ రాజ్ అధికారి కె ఎల్ ప్రభాకరరావు తెలిపారు.కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం గ్రామంలో కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను పంపిణీ చేశారు. ప్రభాకరరావు మాట్లాడుతూ కర్ల పాలెం మండలంలో 136 పెన్షన్లు మంజూరైనాయని నూరుశాతం పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్ర మంలో ఇంచార్జి ఎంపీడీఓ ఇనంపూడి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి, యూనిట్ ఇంచార్జి శ్రీనివాసరెడ్డి, సెక్రటరీ మురళీకృష్ణారెడ్డి, వార్డు మెంబర్లు నాగిరెడ్డి పాల్గొన్నారు.

## పేదలకు బియ్యం పంపిణీ



కర్లపాలెం, మేజర్ న్యూస్.పేదలకు సేవా కార్యక్రమాలు చేసే వారిని ప్రోత్సహిస్తే మరిన్ని కార్యక్రమాలు చేపడతారని జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి అన్నారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలోఎంవిరాజుపాలెం లోని ఒక నిరుపేద కుటుంబంకు 10 కేజీల బియ్యంను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రెసిడెంట్ పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం, నిత్యావసర సరుకులు, దుప్పట్లు, అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పఠాన్ కరిముల్లా, షేక్ బాష,ఇబ్రహీం, ఉప్పలపాటి వెంకటేశ్వరరాజు, వంశీకృష్ణ, షేక్ బహదూర్ బాష ,మోహిద్దీన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించ గలిగిన ఏకైక సంఘం 'ఎస్‌టిఎఫ్ఐ'



అద్దంకి, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించ గలిగిన ఏకైక సంఘం "ఎస్ టి ఎఫ్ ఐ" అని అద్దంకి మండల యూటీఎఫ్ అధ్యక్షులు ఇట్టా రామారావు అన్నారు. స్టేట్ టీచర్స్ ఫెడరేషన్ జాతీయ మహాసభలు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయాల నందు నిర్వహిస్తున్న ఎస్ టి ఎఫ్ ఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని యుటిఎఫ్ ప్రాంతీయ భవన్ నందు జెండా ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం జరిగినది. కార్యక్రమంలో పాల్గొన్న అద్దంకి మండల ప్రధాన కార్యదర్శి బి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ జాతీయస్థాయిలో విద్యారంగ సమస్యల పరిష్కారంలో ఎస్ టి ఎఫ్ ఐ అగ్రస్థానంలో ఉన్నదని, నూతన జాతీయ విద్యా విధానంలో మార్పులు తదితర అంశాలను ఎస్టిఎఫ్ఐ స్వాగతిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు సోమేపల్లి హనుమంతరావు జయ బాబురావు యు రాజశేఖర్, పి కృష్ణారావు, ప్రతాప్, కొమ్మాలపాటి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఈపురుపాలెంలో భరోసా పెన్షన్ అందజేత



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: విజనరి లీడర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాను సారం చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొం దయ్య ఆధ్వర్యంలో మండలంలోని ఈపూరు పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని 22 బూతుల్లో పెన్షన్ పంపిని కార్యక్రమం నిర్వహించారు. మాజీ జడ్పిటిసి గుద్దంటి చంద్రమౌళి చేతుల మీదగా లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతినెల ఒకటో తేదీన కూటమి ప్రభుత్వం పెన్షన్ అందజేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వర్లు, బాపట్ల పార్లమెంట్ పద్మశాలి సాధికార సమితి కన్వీనర్ అవ్వరు సాంబయ్య, బూత్ ఇంచార్జ్‌రామనాథం కోటేశ్వ రరావు, గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## 4న మార్కెట్ యార్డు చైర్మన్‌గా బాలయ్య యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఈ నెల 4వ తేదిన గిద్దలూరు నియోజకవర్గ మార్కెట్ యార్డ్ ఆవరణలో గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా బైలదుగు బాలయ్య యాదవ్ ప్రమాణస్వీకార మహెూత్సవం జరుగును. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రి ప్రకాశం జిల్లా ఇన్చార్జి మినిస్టర్ ఆనం రామనారాయణ రెడ్డి, మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, మంత్రి గొట్టిపాటి రవి కుమార్, ప్రకాశం జిల్లా శాసనసభ్యులు అందరూ పాల్గొనేదరు. కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ యాదవ కుటుంబ సభ్యులందరూ, బంధుమిత్రులందరూ పాల్గొని మీ అందరి ఆశీస్సులు తెలియజేయాలని కోరుకుంటూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.



## అటెండర్ సాంబశివారెడ్డి పదవీ విరమణ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండల రెవెన్యూ కార్యాలయంలో అటెండర్ గా పనిచేస్తూ పదవి విరమణ చేసిన అట్ల సాంబశివారెడ్డి దంపతులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివారెడ్డి దంపతులకు శాలువా పులమాలలతో తహశీల్దార్ షాకిర్ పాషా,విశ్రాంత తహశీల్దార్ గేరా అంకారావు, డిటి శ్రీదేవి లు సన్మానించారు. గ్రామస్తులు మేళతాళాలు, డప్పువాయిద్యాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆనందరావు,నాగేంద్రరావు,శ్రీరామ్ మూర్తి ,వి ఆర్ ఓ లు,వి ఆర్ ఏ లు,చౌక డిపో డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# మండలంలో కోలాహలంగా పింఛన్ల పండగ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్న తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం మండలంలో గ్రామాలలో పండగ వాతావరణం తలపించింది. మండలంలోని ఇరవై మూడు గ్రామపంచాయితీల పరిధిలో సచివాలయ సిబ్బంది, టీడీపీ బిజెపి జనసేన నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో పింఛన్ లబ్దిదారుల ఇండ్లవద్దకు వెళ్లి పింఛన్ల నగదు అందజేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన సి.ఎస్.పురం సచివాలయంలో ఇటీవల నూతనంగా మంజూరైన స్పౌజ్ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, పలువురు నాయకులు నూతన లబ్దిదారులకు పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చే సకాలంలో లబ్దిదారులకు ఇంటివద్దనే పింఛన్ అందజేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో సంక్షేమపాలనకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, పంచాయతీ ఉపసర్పంచ్ పి.నరసయ్య, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, బోయిన మాలకొండయ్య, సంగిశెట్టి శ్రీనివాస్, ఆర్.వెంకటేశ్వర్లు, జివియస్, సురేష్, కోటిరెడ్డి, సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్దిదారులు పాల్గొన్నారు.



## శ్రీవారి సేవలో దారపనేని చంద్రశేఖర్

పామూరు, మేజర్‌న్యూస్: నెల్లూరు జిల్లాలో ప్రసిద్ది గల పుణ్యక్షేత్రంలో శ్రావణ శుక్రవారం, నారసింహ వ్రతం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామికి విశేష అభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని రాయవరపు వెంకటరత్నం–లక్ష్మీదేవి దంపతులు వారి మనవడు శివాన్ష్ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించగా, దేవస్థానం ధర్మకర్త పెంద్యాల సూర్యనారాయణ,కాకొల్లు గణేశ్వర రావు, గడిపూటి మురళి, దుగ్గినేని రామయ్య, శింగమనేని రవి దంపతులు, కాకొల్లు అంకయ్య దంపతులు, రాయవరపు వెంగమ్మ, వరమ్మ, కాకొల్లు విజయ, పువ్వాడి జయమ్మ, శారద, మన్నెం విశ్వనాథ్, వేమూరి సురేష్ దంపతులు, దుగ్గినేని విజయ, శ్యామల, పులివర్తి శ్రీ లక్ష్మీ నారాయణమ్మ, మిరియం సుబ్బరాయుడు, గురువయ్య, మల్లే రాహుల్ యాదవ్, యరసింగు రాయుడు అభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పేదరిక కుటుంబాలను ఎన్నారైలు దత్తత తీసుకోవాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా గ్రామాల పేదరిక కుటుంబాలను ఆదుకునేందుకు గ్రామాలలో ఎన్నారైలు దత్తతు తీసుకొని ఆ కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని డిప్యూటీ ఎంపీడీవో కె.వి.కామేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం తుమాడు గ్రామ సచివాలయంలో పేదరిక కుటుంబాలపై గ్రామ సభలు పంచాయతీ కార్యదర్శి జేబిన ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ గ్రామంలో ఎంతమంది నిరుపేదలు కుటుంబాలు ఉన్నాయో సచివాలయ సిబ్బంది సందర్శించి వాటి వివరాలు సేకరించాలన్నారు. అంతే కాకుండా ఈ గ్రామంలో దాతలు ఎవరైనా ఉంటే ఈ కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు రావాలని గ్రామ పెద్దలకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్, వెటర్నరీ అసిస్టెంట్ వెంకట్రావు, గ్రామ పెద్ద తోక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఫలితాల్లో తుమ్మలచెరువు యువకుడికి అయిదో ర్యాంకు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ శుక్రవారం విడుదల చేసిన కానిస్టేబుల్ నియామక ఫలితాల్లో ప్రకాశం జిల్లా స్థాయిలో తర్లుపాడు మండలం తుమ్మలచెరువు గ్రామానికి చెందిన సయ్యద్ మాబు వలి ఐదో ర్యాంకు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. పేద కుటుంబంలో జన్మించిన మాబు వలి చిన్ననాటి నుంచే పోలీసు ఉద్యోగం సాధిం చాలన్న కలను మెదపుతూ కష్టపడి చదివారు. నిరంతర ప్రయత్నం, పట్టుదలతో ప్రభుత్వ ఉద్యోగం లక్ష్యంగా ముందుకెళ్లిన ఆయన ఈ విజయాన్ని అందుకున్నారు. తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, మిత్రులు మాబు వలి సాధించిన ఈ విజయాన్ని ప్రశంసిస్తు న్నారు.ఈ సందర్భంగా మాబు వలి మాట్లాడుతూ, "నిరంతరం కృషి చేస్తే ఏ లక్ష్యమైనా సాధ్యమే. నా విజయం నా కుటుంబానికి, నా గ్రామానికి అంకితం" అని చెప్పారు. స్థానికులు ఆయనను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## సీతారామయ్యకు హరీష్ సత్కారం



పామూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కె.సీతారామయ్యను కనిగిరి నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షుడు పందిటి హరీష్ శుక్రవారం మర్యాదపూ ర్వకంగా కలుసుకుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక అభివృద్ధిలో బ్యాంకు భాగస్వామ్యం కీలకమని మండల వాణిజ్యానికి అండగా నిలవాల్సిందిగా హరీష్ విజ్ఞప్తి చేశారు. సత్కార కార్యక్రమంలో సోమిశెట్టి శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, మురబోయిన దొరబాబు పాల్గొన్నారు.

## పాస్టర్, సువార్తీకుల అసోసియేషన్ నూతన కమిటీ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల మండల పాస్టర్స్, సువార్తికుల అసోసియేషన్ కమిటీ నెలవారీ సహవాస కూడిక అయినముక్కల గ్రామంలోని క్రైస్ట్ చర్చ్ సంఘకాపరి పాస్టర్ బుట్టి.అగస్టీన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పాస్టర్స్ యూనియన్ మీటింగ్‌కి సెక్రటరీ సింగా ఏసన్న . అధ్యక్షత వహించడం జరిగింది. ముఖ్య వర్తమానికులుగా హైదరాబాద్ మహా నగరం నుంచి విచ్చేసిన టి.యల్.సి వ్యవస్థాపకులు దైవజనులు సత్యనివాస్ వాక్యపరిచర్య చేసి యేసుక్రీస్తు వలె ఒకరినొకరు ప్రేమ కలిగి జీవిస్తూ, భారత దేశములోని ప్రజలందరి కొరకు, దేశమును, రాష్ట్రములను పరిపాలిస్తున్న నాయకుల క్షేమము కొరకు యెడతెగక నిత్యము ప్రార్థన చేయువారిగా ఉండాలని సేవకులను ఉద్దేశించి భోధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ పూర్ణకంటి.జేమ్స్ వైస్ ప్రెసిడెంట్ బుట్టి దిలీప్ కుమార్, సెక్రటరీ సింగా ఏసన్న, అడ్వయిజర్స్ మేడిపల్లి అశోక్ కుమార్, యస్ రత్నాకర్, బేతం యోహాను, గుంటి బాబురావు, సింగా యేసుదానం, కె.రూబేన్, మండల పాస్టర్స్ అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రుపాలు తాపాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని లింగారెడ్డిపల్లి అంగన్వాడీ కేంద్రంలో కనిగిరి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు'లో భాగంగా మొదటి రోజు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.వి.ఎస్ పార్వతి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసం దర్భంగా సూపర్ వైజర్ పార్వతి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు అరగంటలోపు తల్లి ముర్రుపాలు తాగించాలని, అవి శిశువుకు మొదటి టీకా వలే పని చేసి వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయని తెలిపారు .నిమోని యా, డయోరియా వంటి వ్యాధులు రాకుండా కాపాడుతాయని అన్నారు. ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలే ఇవ్వాలని, రోజుకు 8 నుంచి 10 సార్లు ఇవ్వాలని ,అనుబంధ పోషకా హారంతో రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు ఇవ్వాలని అన్నారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల రొమ్ము ,గర్భాశయ క్యాన్సర్ బారిన పడకుండా కాపాడుతాయని, గర్భవతిగా ఉన్నప్పటినుండే సరైన పోషకాహారం తీసుకోవాలని ,తల్లికి పాలు ఉండాలంటే పండ్లు, పాలు, చేపలు, గుడ్లు, మాంసము, తాజా ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం గ్రామంలో తల్లిపాల ప్రాముఖ్యతపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ పి.నాగమణి, అంగన్వాడీ కార్యకర్త సిహెచ్. సరస్వతి, సహాయకురాలు భాగ్యలక్ష్మి, గర్భవతులు, బాలింతలు, కిషోర్ బాలికలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో టిడిపి నేత మన్నేపల్లి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అర్హతకలిగిన ప్రతికుటుం బానికి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధి,ప్రజాసంక్షేమం లక్ష్యం గా టిడిపి కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు మండల టిడిపి ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు అన్నారు.శుక్రవారం సిఎస్ పురం లో పింఛన్లు పంపిణీలో మన్నేపల్లి శ్రీనివాసులు పాల్గొని పలువురు లబ్దిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అన్నివర్గాల ప్రజలు హర్షించేలా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలుచేసి అర్హత కలిగిన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించినట్లు పింఛన్ల పంపిణీలో రాష్ట్రప్రభుత్వం రికార్డు సృష్టించి దేశానికి ఆదర్శంగా నిలిచినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి శ్రీనివాసులు, రేనాటి వెంకటేశ్వర్లు (ఆర్.వి.) సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.



## చంద్రబాబు మాట నిలబెట్టారు

పామూరు, మేజర్‌న్యూస్: సీఎం నారా చంద్రబాబు పాలన పేదలకు నిలువెత్తు భరోసా అని వితంతువులకు వెంటనే పెన్షన్ అందించడమే దానికి నిదర్శనం అని టిడిపి మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.పట్టణంలోని పంచాయతీ ఆవరణలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద వితంతువులకు నూతన పెన్షన్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి జి. అరవింద రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, సయ్యద్ అమీర్ బాబు, ఉప్పలపాటి హరిబాబు, వై. రహిముల్లా, యారవ ప్రసాద్ రెడ్డి, పందిటి హరీష్, నాయబ్ రసూల్, పాలపర్తి రమణయ్య, శ్రీను, మస్తాన్ వలి, చిరంజీవి, చెన్నయ్య, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



## కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్ఐఓ వరప్రసాద రావు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జీవీఎస్ఎమ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను నెల్లూరు జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి టి.వరప్రసాదరావు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీనివాసరావు, అధ్యాపక బృందం, విద్యార్థులతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం కల్పి స్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని బాగా చదవాలని, ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్ శాతం పెంచి కళాశాలను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నభోజన పథకాన్ని వడ్డించి రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం తరగతి గదులను పర్యవేక్షించారు.

## నేడు చెట్లు తొలగింపు

కొండెపి, మేజర్‌న్యూస్: స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌లో నేడు జాళ్ళపాలెం ఫీడర్ లో విద్యుత్ లైన్లు కు అడ్డంగా ఉన్నటువంటి చెట్లు తొలగిస్తున్న సందర్భంగా ఉదయం 09.00 గంటలనుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు ముక్కొడిపాలెం, పోలి రెడ్డి పాలెం చిన్నాకల్లగుంట, తాటాకులపాలెం, పెదకాల్లగుంట, జళ్ళపాలెం గ్రామాలలో కరెంట్ నిలిపి వేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ తెలియజేశారు.





# ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం: మంత్రి పార్థసారథి

రేపల్లె, మేజర్‌న్యూస్: ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని ప్రతి కుటుంబానికి కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. శుక్రవారం రేపల్లె, కూచినపూడి మార్కెట్ యార్డుల కార్యవర్గం ప్రమాణస్వీకారోత్సవంలో బాపట్ల జిల్లా ఇంఛార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ పాల్గొని నూతనంగా ఎన్నికైన రేపల్లె కూచినపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ మత్తి అనురాధ భాస్కరరావు ఓగిపోయిన వెంకట యాదవ్ పాలక మండల సభ్యుల చేత అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం మంత్రులు కొలుసు, అనగాని మాట్లాడుతూ సూపర్ సిక్స్ కాదుసూపర్ 12 పథకాలను అమలు చేశాం అబద్దాలతో ప్రజలను నమ్మించి 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని 40 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిందని ఆరోపించారు.

కానీ విజనరీ లీడర్ చంద్రబాబు, మానవతా స్పర్శ ఉన్న పవన్ కళ్యాన్ కేంద్రంలోని ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలుపుతున్నారనీ తెలిపారు.ఏడాది కాలంలోనే 10 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు, 10 లక్షల మందికి ఉపాధి అవకాశాలను తీసుకొచ్చారని తెలిపారు. 2014-19 కాలంలో చంద్రబాబు కష్టపడి ఎన్నో పరిశ్రమలను తీసుకొస్తే జగన్ రెడ్డి వాటిని రాష్ట్రం నుండి తరిమేసే పని చేశారని ఆరోపించారు.మరలా ఇప్పుడు రాష్ట్రం వైపు దేశ, విదేశాలన్నీ చూస్తున్నాయని తెలిపారు.అమరావతి రాజధానిని అద్భుతంగా నిర్మించబోతున్నాం అన్నారు.జగన్ రెడ్డి రాష్ట్రానికి 10 లక్షల కోట్ల అప్పు..లక్షల టన్నుల చెత్త తప్ప ఏమీ తీసుకురాలేదనీ ఎద్దేవా చేశారు.కానీ చంద్రబాబు అప్పులపై వడ్డీ రేటును తగ్గించి రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రగతిని చూసి ఓర్వలేని జగన్ బ్యాచ్ అప్పులు రాకుండా చేసేందుకు ఈ మెయిల్స్ పెడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు ఏపీ ఐ డి సి చైర్మన్ చల్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, పట్టణ రూరల్ నగరం నిజాంపట్నం చెరుకుపల్లి మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక రామకృష్ణ రేపల్లె రామాంజనేయులు సుబ్బారావు వెంకటేశ్వరరావు తాత ఏడుకొండలు పొలిటికల్ మేనేజర్ కుమారస్వామి నిజాంపట్నం నగరం జడ్పిటిసిలు నర్రా సుబ్బయ్య, మాన్య నాగమణి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, కృష్ణ పశ్చిమ డెల్టాల నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# జడ్పీ పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్ర



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సౌకర్యార్థం తమ వంతు సహకారం అందించాలని మంచి ఆలోచన వచ్చిన కోరమండల్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ గంట వెంకట సుబ్బారెడ్డికి అభినందనీయమని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు నరసింహా రెడ్డి అన్నారు. మండల విద్యాశాఖ అధికారి గుర్రం పెద్దిరాజు రమణయ్యల ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు మంచి చదువులు చదివి మన ఊరికి మన పాఠశాలకు మన మండలానికి మంచి పేరు తేవాలని పేద విద్యార్థుల సహాయార్థం దాతలు ముందుకు వచ్చి సహాయం చేస్తున్నారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకొని మంచిగా ఉన్నత చదువులు చదవాలని అలాగే విద్యతో పటు క్రీడల్లో కూడా రాణించి ఆరోగ్యంగా ఉండాలన్నారు. అనంతరం వితంతువులకు పింఛన్ పపిణీ కార్యక్రమంఈ నిర్వహించారు. ఈ సందర్భంగా గంటా సుబ్బారెడ్డి గారు మాట్లాడుతూ మన హనుమంతుని పాడు మండలం మారుమూల ప్రాంతం ఫ్లోరిన్ ఎక్కువ ఉండటంతో మండలంలోని అన్ని పాఠశాలలకు ఆర్వో ప్లాంట్లను గత కొద్ది సంవత్సరాలుగా ఏర్పాటు చేయటం జరుగుతుందని మన ప్రాంత వాసులకు తమ వంతు చిరు సహాయం చేయాలని ఆశయంతో పనిచేస్తున్నానని విద్యార్థులు మంచి చదువులు చదివి తల్లిదండ్రులకు మంచి గౌరవం తెచ్చి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి చీకటి వెంకటసుబ్బయ్య, నందనవనం గ్రామ పార్టీ అధ్యక్షులు కావేటి వెంకటనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు పెంచికల రామకృష్ణ, కొప్పుల సత్యనారాయణ, సూరిశెట్టి శివ, సూరిశెట్టి వెంకట శివ నారాయణ, సూరగని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైం ముఠాను కటకటాల్లోకి నెట్టిన బాపట్ల పోలీసులు



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఓ ముఠాను బాపట్ల జిల్లా పోలీసులు కటకటాల లోకి నెట్టారు. పర్యాటక ప్రాంతాలు, దేవస్థానాల పేరుతో నకిలీ వెబ్‌సైట్లు సృష్టించడం, సూర్యలంకలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న హరిత రిసార్ట్స్‌కి సంబంధించిన అధికారిక వెబ్‌సైట్‌ను పోలిన నకిలీ వెబ్‌సైట్‌ను రూపొందించి పర్యాటకులను మోసం చేయడం, అదేవిధంగా తిరుమల తిరుపతి దేవ స్థానం, శ్రీశైలం దేవస్థానం పేర్లతో నకిలీ వెబ్‌సైట్లతో ప్రజల జేబులోన లోటీ చేస్తున్న సైబర్ కేటుగాళ్ల ఆట కట్టించారు. సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పి తుషార్ దూడి విలేకరులతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో మొత్తం 127 ఫిర్యాదులు నమోదయ్యాయన్నారు. రాజస్థాన్ కు చెందిన పరంజీత్, బిట్టూ అనే ఇద్దరు యువకులు కలసి దేశ వ్యాప్తంగా సైబర్ క్రైమ్ లకు పాల్పడ్డారన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ 59, మహారాష్ట్ర 14, ఉత్తరప్రదేశ్ 12,రాజస్థాన్ 9,కర్ణాటక 8, ఢిల్లీ 5, పంజాబ్ 4, గుజరాత్, ఒడిషా రాష్ట్రాలలో 3, హర్యానా, జార?ండ్ రాష్ట్రాలలో 2, బీహార్, చండీగఢ్, ఛత్తీస్‌గఢ్, తమిళనాడు, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్ లలో ఒక్కొకటి చొప్పున నమోదైయ్యాయి. మొత్తం లూటీ చేసిన సొత్తు సుమారు రూ.50 లక్షలు ఉంటాయన్నారు. బాపట్ల సూర్యలంక హరిత రిసార్ట్స్ మేనేజర్ జి. అశోక్ చేసిన ఫిర్యాదును సవాళ్ళుగా తీసుకోని..బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడీ ఐపీఎస్ నేతృత్వంలో రెండు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయబడి.. రాజస్థాన్‌లోని దిగ్ జిల్లాలోని నిందితులను అరెస్ట్ చేయడం జరిగింద న్నారు. జిల్లా ఎస్పీ తుషార్ దూడీ ప్రజలను అప్రమత్తం చేస్తూ, నకిలీ వెబ్‌సైట్లు, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దని, ఆన్‌లైన్‌లో బుకింగ్‌లు చేసే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. సైబర్ మోసాలపై అవగాహన కల్పించే కార్యక్రమా లు పోలీస్ శాఖ ద్వారా నిర్వహించబ డుతున్నాయి. ఈ సందర్భంలో బాపట్ల ఐటి సైబర్ కోర్ టీం, రూరల్ పోలీస్ స్టేషన్ అధికారులకు ఎస్పీ ప్రశంసా పత్రాలు మరియు నగదు బహుమతులు అందించారు



## పార్టీ కార్యాలయంలో అన్నా రాంబాబు జన్మదిన వేడుకలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: మనం ఎంతో అభిమానించే నాయకులు, గిద్దలూరు మాజీ శాసనసభ్యులు మరియు మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు జన్మదినం సందర్భంగా, శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు మార్కాపురం వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ వేడుకలో మండలంలోని ఎంపిపి, జెడ్పీటీసీ, ఎంపిటిసిలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని, తమ అభిమానాన్ని వ్యక్తపరిచారు. నాయకునిపై ఉన్న అగాధమైన ప్రేమకు, ఆయన సేవల పట్ల ఉన్న గౌరవానికి ఇది ఓ ఉదాహరణగా నిలిచింది.



## గ్రామ సర్పంచ్‌పై సిఐ దాడి దుర్మార్గం: చార్వాక

బాపట్ల, మేజర్‌న్యూస్: అంబేద్కర్ చిత్రపటం తొలగించాలంటూ దురుసుగా ప్రవర్తించడమే దగ్గుబాడు సర్పంచ్ రవీంద్రనాథ్ ఠాగూర్‌పై దాడి చేసిన ఇంకొల్లు సిఐ రమణయ్యపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఏఎన్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చార్వాక డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రమైన బాపట్లలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటం తొలగించాలని పోలీస్ హోదాలో ఉన్న సిఐ చెప్పడం సిగ్గుచేటుగా ఉందన్నారు. ఒకపక్క ఫ్రెండ్లీ పోలీస్ అంటూ ఉన్నత పోలీసు వర్గాల చెబుతున్నప్పటికీ కింది స్థాయిలో పోలీసుల వ్యవస్థ దారుణంగా పనిచేస్తుందన్నారు. సర్పంచ్‌పై దాడి చేసిన సీఐని సస్పెండ్ చేయాలంటే డిమాండ్ చేశారు. సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజన్ బాబు, భీమార్మి పార్టీ జిల్లా అధ్యక్షులు కొచ్చర్ల వినయ్ రాజు, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గుదే రాజారావు, గేరా స్వరాజ్, కూరాకుల ఇస్సాకు, దగ్గుబాటి సర్పంచి రవీంద్రనాథ్ ఠాగూర్, తుళ్లూరు యోహాను, గుడిపాటి మోజెస్, అనే కొమ్మునాని, పద్మ చైతన్య, ఎమ్మార్పీఎస్ నాయకులు రవికుమార్, కాగిత జక్కయ్య, కంచర్ల చంటి, కురగంటి శ్యాము తదితర నాయకులు పాల్గొన్నారు.



## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాలోని బీసీ కాలనీలో సెంటర్ కోడ్ 412 వద్ద మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు-2025ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సీడీపీఓ కమల కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆగస్ట్ 1 నుండి 7 వరకు నిర్వహించనున్న ఈ వారోత్సవాల సందర్భంగా తల్లిపాలను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని, వాటి ప్రాధాన్యతను కమల కుమారి గారు క్షుణ్ణంగా వివరించారు. తల్లి పాలు, బిడ్డ హక్కు తొలి టీకా, జీవితానికి కవచంబీ ఆరోగ్య భవితకు బలమైన పునాదిఅనే నినాదంతో ఈ వేడుకలు ప్రారంభమయ్యాయి. సిడిపిఓ కమల కుమారి మాట్లాడుతూ తల్లిపాలు మానవ జన్మలో మొదటి, అత్యుత్తమ ఆహారమని, బిడ్డ శారీరక అభివృద్ధికి, మానసిక పరిపక్వతకు, బలమైన ఇమ్యూనిటీ నిర్మాణానికి తల్లిపాలు ఎంతో కీలకమని స్పష్టంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అంజమ్మ, లక్ష్మీదేవి, అంగన్‌వాడి కార్యకర్తలు షేక్ ముంతాజ్, బీబీ, పి. మల్లేశ్వరి దేవి, భాగ్యలక్ష్మి అమలాదేవి, సునీత, ప్రిస్కిల్లా, నాగమల్లేశ్వరి, సుహాసిని, సుజాత, రూత్, అనూష బాయి, వెంకటరత్నమ్మ, ఆయా మరియమ్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే గర్భిణీ స్త్రీలు, తల్లులు, బాలింతలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అట్టహాసంగా నూతన పెన్షన్‌ల పంపిణీ



-రాష్ట్ర వ్యాప్తంగా నూతన పెన్షన్‌ల పంపిణీకి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం
-11వ వార్డులో పెన్షన్లు పంపిణీ చేసిన ఏఎంసీ చైర్మన్ ఇమాం

పొదిలి, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం నూతన పెన్షన్ పంపిణీకి శుక్రవారం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా 11వ వార్డులో నూతన పెన్షన్లను ఏఎంసీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్ , పట్టణ అధ్యక్షులు ముల్లా కుద్దూస్ లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కుటుంబ యజమాని చనిపోతే భార్య కు పెన్షన్ రావాలంటే కాళ్ళకున్న చెప్పులు అరిగిపోయేలా తిరగాల్సి వచ్చేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మంజూరు చేసి వారిని ఆదుకుంటుందన్నారు. అలాగే రైతులకు చేదోడుగా అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దర్శి వస్తున్నారన్నారు.కార్యక్రమంలో పదవ వార్డు టిడిపి నాయకులు సుబ్బయ్య భాష,11 వ వార్డ్ టిడిపి సీనియర్ నాయకులు రాయాపాటి మస్తాన్‌వలి,11వార్డ్ బూత్ కన్వీనర్ మస్తాన్ , బూత్ అధ్యక్షుడు ఖాసిం, బూత్ కో యూనిట్ ఇంచార్జ్ ఖాసీం పీరా,12వ, టిడిపి నాయకులు మౌలాలి, మస్తాన్ భాష, శ్రీకాంత్, షేక్ మెహరున్నిసా బేగం, పంచాయతీ కార్యదర్శి గోపి, వెల్ఫేర్ అసిస్టెంట్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ మహిళలకు అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని రామకృష్ణా పురంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న బలవంతపు భూ సేకరణకు వ్యతిరేకంగా జరిగిన ఘర్షణలో జైలుకు వెళ్లి బెయిల్‌పై వచ్చిన కరేడు ఎస్టి మహిళా రైతులైన మానికల శిరీషా, మానికల సుజాత, లలితలను మాజీ శాసన సభ్యులు కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ వారి స్వగృహం నందు కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ,అధినేత జగన్ అన్న అండగా ఉంటామని శుక్రవారం భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల మనో భావాలకు వ్యతిరేకంగా భూమి సేకరించడం కూటమి ప్రభుత్వానికి మంచిది కాదని భూసేకరణకు వ్యతిరేకం గా మీరు చేస్తున్న పోరాటానికి అండగా ఉంటామని తెలి పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నన్నం పోతురాజు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వెలిచెర్ల ధనకోటి, రాష్ట్ర బూత్ జాయింట్ సెక్రటరీ జి.గంగిరెడ్డి, రాష్ట్ర వైఎస్ఆర్ టీచర్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు కె.జాలిరెడ్డి, నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షుడు ఎన్.చంద్రమౌళి, గ్రీవెన్స్ అధ్యక్షుడు వై.నాగభూషణం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన కదిరి పార్థసారథి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పామూరు పట్టణానికి చెందిన ప్రముఖులు మోహన్ ప్రింటింగ్ ప్రెస్ అధినేత ఆకుల మోహనరావు కుమారుడు సాయిసందీప్ సి.ఎస్.పురం మండలానికి చెందిన అంబాల సుబ్బారెడ్డి కుమార్తె వివాహ వేడుకలు గురువారం రాత్రి పామూరులోని పువ్వాడి రాధాకృష్ణ కళ్యాణ మండపంలో జరిగాయి. ఈ వివాహ వేడుకల్లో కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి వెంట పలువురు నాయకులు, అభిమానులు ఉన్నారు.

## 7న బిజేపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ఒంగోలు పర్యటనను విజయవంతం చేయాలి

**– అసెంబ్లీ ఇన్‌చార్జ్ యోగయ్య యాదవ్ పిలుపు**

ఒంగోలు, మేజర్‌న్యూస్:ఈనెల 7న బిజేపి రాష్ట్రఅధ్యక్షులు మాధవ్ ఒంగోలు పర్యటనను విజయవంతం చేయాలని ఒంగోలు అసెంబ్లీ ఇన్‌చార్జ్ యోగయ్యయాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో పర్యటన విజయవంతం చేయుటకు ముందస్తు కార్యచరణపై యోగయ్యయాదవ్ అధ్యక్షతన చర్చించారు. ఒంగోలు నియోజకవర్గ బిజెపి నాయకులు కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త పట్టుదలగా పని చేసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## సర్పంచ్ అభ్యర్థికి 15 నామినేషన్లు దాఖలు

కొండేపి, మేజర్‌న్యూస్: ఈ నెల 10వ తేదీ జరుగు కొండేపి పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ ఒకటవ తేదీ శుక్రవారం ముగిసినట్లు ఎన్నికల అధికారి జెట్టి రవిబాబు తెలియజేశారు. సర్పంచ్ అభ్యర్థికి 15 నామినేషన్లు దాఖలు అయినట్లు ఆయన తెలియజేశారు. 14 వార్డులకు సంబంధించి 39 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆయన తెలియజేశారు. ఒకటవ వార్డుకి 4, రెండవ వార్డుకి 3, మూడవ వార్డుకి 4, నాలుగవ వార్డుకి 2, ఐదవ వార్డుకి 2, ఆరవవార్డుకి 3, ఏడవవార్డుకి 4, ఎనిమిదవ వార్డుకి 3, తొమ్మిదవవార్డుకి 2, పదోవవార్డుకి 3, పదకొండువవార్డుకి 3, పన్నెండోవ వార్డుకి 2, పదమూడవవ వార్డుకి 2, పద్నాలుగవ వార్డుకి 2 మొత్తం 39 నామినేషన్లు దాఖలు అయినట్లు ఆయన తెలియజేశారు. వీటికి రెండవ తేదీ శనివారం స్క్రూట్ని జరగనున్నట్లు అయినా తెలియజేశారు. 5వ తేదీ విత్డ్రాల్ అనంతరం బరిలో ఉన్నటువంటి అభ్యర్థులకు 10వ తేదీ ఎన్నికలు జరగనున్నట్లు తెలియజేశారు.

## నూతన పింఛన్లు పంపిణీ

కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని పెరిదేపి గ్రామంలో నూతనంగా మంజూరు అయినటువంటి స్పౌజ్ పింఛన్లు శుక్రవారం గ్రామ సర్పంచ్ గంటేనపల్లి మాచర్ల ఆరవ వార్డు సభ్యులు కాలే మల్లికార్జున రావు చేతుల మీదగా లబ్దిదారులకు 4 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు రావిపాటి వెంకట రామయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన అనతి కాలంలోనే గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సహకారంతో చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా స్థానిక ఎస్సీ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం తదితర అభివృద్ధి పనులను ఈ ఏడాది కాలంలో చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ప్రజలకు వరం

**మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య**



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రతినెల ఒకటవతేదీన అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదప్రజలకు వరం అని మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య), పంచాయతీ సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం మండలంలోని చెర్లోపల్లె పంచాయతీ పరిధిలో ప్రభుత్వం అందజేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో వెంగయ్య, వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా పింఛన్లు మంజూరైన పలువురికి పింఛన్ల నగదు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ సంక్షేమపాలనలో అన్నివర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారని ఒక్కరోజులో సుమారు 90శాతం పింఛన్లు లబ్దిదారులకు అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అర్హత కలిగిన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు, ఎంపిటిసి బొమ్మనబోయిన వెంగయ్య, సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, నాయకులు కేతనబోయిన తిరపతయ్య, గుజ్జుల తిరపతయ్య, పెద్దన్న, రమణయ్య, స్థానికులు పాల్గొన్నారు.



## నూతన పెన్షన్‌ల పంపిణీ చేసిన ఎర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి

పొదిలి, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా నూతన పెన్షన్ ల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా మండలంలోని మల్లవరం గ్రామంలో పెన్షన్‌ల పంపిణీ జరిగింది. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, టీడీపీ సీనియర్ నాయకులు యర్రంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ గతంలో కుటుంబ యజమాని చనిపోతే భార్య కు పెన్షన్ రావాలంటే కాళ్ళకున్న చెప్పులు అరిగిపోయేలా తిరగాల్సి వచ్చేదని ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక వెంటనే మంజూరు చేసి వారిని ఆదుకుంటుందని,అలాగే రైతులకు చేదోడుగా అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దర్శి వస్తున్నా రన్నారు. ఈ సందర్భంగా మంజూరైన పెన్షన్ ను ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మారెళ్ళ పద్మ , అగ్రికల్చర్ అసిస్టెంట్, గురుబ్రహ్మం, వెల్ఫేర్ అసిస్టెంట్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## నగర పంచాయతీ అధ్యక్షులు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే అన్నా పుట్టినరోజు వేడుకలు



పొదిలి, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర పంచాయతీ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు తాత సత్యనారాయణల ఆధ్వర్యంలో మార్కాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, గిద్దలూరు మాజీ శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబు జన్మదిన వేడుకలు శుక్రవారం చీమకుర్తి ఎస్ కె ఆర్ చెవిటి,మూగ పిల్లల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమక్షంలో అన్నా వెంకట రాంబాబు జన్మదిన కేకును కట్ చేసి అంతరం 90 మంది చెవిటి, మూగ విద్యార్థులకు అన్నదానం చేశారు.

## ఆర్ఎల్‌పురంలో 'స్వామిత్వ' గ్రామసభ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని ఆర్ ఎల్ పురం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం నందు శుక్రవారం సర్పంచ్ పులగూర రమణమ్మ అధ్యక్షతన స్వామిత్వపై గ్రామసభ జరిగింది. గ్రామంలోని గ్రామకంఠం భూములు, ఇళ్ల ఖాళీ స్థలాల కొలతలు స్వామిత్వ సర్వే ఉద్దేశమన్నారు.. పంచాయతీ కార్యదర్శి నరేంద్ర మాట్లాడుతూ చట్టపరమైన యాజమాన్య హక్కులను బలోపేతం చేయడము, ఆస్తి వివాదాలను తగ్గించడం మరియు మెరుగైన గ్రామీణ ప్రణాళిక మరియు పాలన కోసం ఖచ్చితమైన భూ రికార్డులను ప్రోత్సహించడం స్వామిత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ జి.నరేంద్ర., సచివాలయ ఉద్యోగులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com



# రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం: మాజీ ఎమ్మెల్యే గరటయ్య



పంగులూరు, మేజర్‌న్యూస్: సమాజానికి సేవ చేయడంలో రోటరీ క్లబ్ ముందు ఉందని, రోటరీ సేవలు అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య అన్నారు. మండల కేంద్రం పంగులూరులో రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం పంగులూరులోని నెహ్రు విగ్రహం సమీపంలో ఘనంగా జరిగింది. అధ్యక్షులుగా రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ బత్తుల వీరనారాయణ, కార్యదర్శిగా రిటైర్డ్ సైంటిస్ట్ రాయిని రామారావు ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు డాక్టర్ బాచిన చెంచు గరటయ్య మాట్లాడుతూ, రోటరీ క్లబ్‌లో యువకుల ప్రాతినిధ్యం పెరగాలన్నారు. రోటరీ అంటే సేవా సంస్థని, దీనిని క్రింది స్థాయి ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. క్రింది స్థాయి ప్రజల్లో సేవ స్ఫూర్తిని నింపి, సామాజిక సేవ పట్ల అవగాహన పెంచాలని గరటయ్య కోరారు. ప్రజల జీవనశైలి మార్చుకోవాలని, వ్యాయామం చేయాలని కోరారు. పంగులూరులో ప్రభుత్వం తరపున ఖో ఖో స్టేడియం, షటిల్ కోర్ట్, వాకింగ్ ట్రాక్, స్విమ్మింగ్ పూల్ వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో రోటరీ క్లబ్ ప్రాధాన్యతగా తీసుకొని పనిచేయాలన్నారు. అధ్యక్షుడిగా ప్రమాణం చేసిన డాక్టర్ బత్తుల వీరనారాయణ మాట్లాడుతూ, ఇప్పటివరకు కంటి వైద్య శిబిరాలు క్లబ్ తరపున నిర్వహిస్తున్నామని రాబోయే కాలంలో గుండె, ఎముకలు, క్యాన్సర్, వంటి వాటికి కూడా ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తామన్నారు. పంగులూరులో గ్రామస్తుల సహకారంతో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ లాంటి సౌకర్యాలు ఏర్పాటు చేసే ఆలోచన ఉందని అన్నారు. మండల కేంద్రమైన పంగులూరులో పంచాయతీ స్థలం ఇస్తే రోటరీ ద్వారా బస్టాండ్ నిర్మాణం చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. రోటరీ గంగను ఆటో ద్వారా డోర్ డెలివరీ చేస్తే ప్రజలకు ఇంకా సౌకర్యం ఏర్పడుతుందని, రోటరీ ,గ్రామ పెద్దల సహకారంతో పిండ ప్రధాన షెడ్డు నిర్మించామని, స్నానాల ఘట్టం నిర్మాణం జరుగుతుందని అన్నారు. రిటైర్డ్ సైంటిస్ట్ రాయిని రామారావు మాట్లాడుతూ, పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నామని, వారిలో పోటీతత్వం నింపి, ఆటపాటల్లో వాళ్ళ ప్రతిభను కనపరిచేందుకు వివిధ రకాల పోటీలను కూడా నిర్వహిస్తామన్నారు. రోటరీ ద్వారా తాము చేసి అనేక కార్యక్రమాలకు గ్రామస్తుల సహకారం, క్లబ్ పెద్దల సహకారం కావాలని, జిల్లాలో పంగులూరు క్లబ్ కు ఉన్నతమైన స్థానం సాధించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని రామారావు అన్నారు. అంతకుముందు రోటరీ క్లబ్ వ్యవస్థాపకులు పౌలు హరీష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులతో పాటు వైస్ ప్రెసిడెంట్‌గా చిలుకూరు ప్రసాద్ నాయుడు, ట్రెజరర్ గా షేక్ ఖాలేషా వలి, ఎగ్జిక్యూటివ్ సెక్రెటరీగా గుర్రం ఆంజనేయులు, జాయింట్ సెక్రటరీగా రావూరి రంగారావు, మెడికల్ క్యాంపు రీజినల్ చైర్మన్గా చిలుకూరి వీర రాఘవయ్య, ఆంధ్ర క్లాసిఫికేషన్ రీజనల్ చైర్మన్గా గరిమిడి జగన్మోహన్రావు, ఇతర బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఇన్సులేషన్ ఆఫీసర్ అనే రత్న ప్రభాకర్ రావు, అసిస్టెంట్ గవర్నర్ నాగబైరు శ్రీనివాసరావు, కే సింగారావు, చిలుకూరు శ్రీరామ్ మూర్తి, మాజీ జెడ్పిటిసి బాచిన చెంచు ప్రసాద్, రావూరి రమేష్, కుక్క పల్లి ఏడుకొండలు, బాచిన చౌదరి బాబు రోటరీ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: ముఖ్యఅతిథిగా సహాయ వ్యవసాయ సంచాలకులు మార్కాపురం డి.బాలాజీ నాయక్ పాల్గొన్నారు. ఏడిఏ మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులు మరియు పురుగుమందులను తగ్గించి ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు పంటలు సాగు చేయాలని తెలియజేశారు. సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి పి జోష్ణ దేవి మాట్లాడుతూ రైతులు భూమిలోని సేంద్రియ కర్బనాన్ని పెంచుకోవడం వలన భూసారం పెరుగుతుందని, భూమిలోనే సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది పంటకు కావలసిన పోషకాలను అందుబాటులోకి తీసుకొని వస్తుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, తర్లుపాడు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్స్ పరీక్షల్లో సత్తా చాటిన బాపట్ల యువకులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల టౌన్ హాల్‌లోని న్యూస్ పేపర్ క్లబ్‌లో సభ్యులైన ఐదుగురు నిరుద్యోగ యువకులు కానిస్టేబుల్స్‌గా ఎంపిక కావడం హర్షనీయమని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు చెప్పారు. శుక్రవారం టౌన్ హాల్లో జరిగిన ఒక కార్యక్రమంలో వారిని ఆయన అభినందించారు. న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులైన బోయిన వెంకట్రావు, షేక్ రఫీ,షేక్ రబ్బాని,ఆసోది వెంకటరెడ్డి,గోపిలు కానిస్టేబుల్ గా ఎంపికైన వారిలో ఉన్నారు. బోయిన వెంకట్రావు ఉమ్మడి గుంటూరు జిల్లాలనే 13వ స్థానంలో నిలిచి,కానిస్టేబుల్ పోటీ పరీక్షలో ఎంపికవడం విశేషమన్నారు.

## బైక్ చోరీల కేసులను ఛేదించిన బాపట్ల సీసీఎస్ పోలీసులు

- ఐదు లక్షల విలువైన 7 బైకులు స్వాధీనం -



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాల సబ్ డివిజన్ పరిధిలోని చీరాల రూరల్ పోలీసు స్టేషన్, ప్రకాశం జిల్లా లోని కొత్త పట్నం పోలీస్‌స్టేషన్‌ల పరిధిలలో ద్విచక్ర వాహన దొంగతనానికి పాల్పడిన ముద్దాయిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాలతో శుక్రవారం చీరాల రూరల్ పోలీసుస్టేషన్ పరిధిలోని తోటవారి పాలెం బైపాస్ రోడ్ జంక్షన్ వద్ద బాపట్ల జిల్లా సీసీఎస్ పోలీస్ అధికారులు, చీరాల రూరల్ ఎస్.ఐ లు సంయుక్తంగా ముద్దాయిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి ఐదు లక్షల విలువైన 7 మోటార్ బైక్ లను పోలీసుల స్వాధీనం చేస్తున్నారు. ఈ సందర్భంగా వెదుళ్ళపల్లిలోని సీసీఎస్ పోలీస్ సెషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీసీఎస్ డిఎస్పీ జగదీష్‌నాయక్ వివరాలు వెల్లడించారు. చీరాల ఈపురుపాలెం గ్రామానికి చెందిన వియ్యూరి మణికంఠ బేల్దారు పనికి వెళ్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈపూరుపాలెంతో పాటు ఓల్డ్ గుంటూరు పోలీస్ స్టేషన్ పరిది లో 2024లో బైక్ దొంగతనాలు చేసి చీరాల రూరల్ పోలీసులకి దొరికాడు. అప్పుడు ఇతను మైనర్ కావటం వలన ఇతన్ని విజయవాడలో జువెనైల్ హొూమ్ కి పంపించారన్నారు. అక్కడే సుమారు 6 నెలలు ఉండి తర్వాత బెయిల్ మీద వచ్చి మరలా ఇతను బాపట్ల జిల్లా చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరియు ప్రకాశం జిల్లా కొత్తపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు ఏడు బైకులు దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసు స్టేషన్ లో కేసుల నమోదయ్యాయి. నమోదైన కేసులు ఆధారంగా ముద్దాయిని చాక చక్యంగా అరెస్టు చేయడం జరిగిందని చెప్పారు.

## ఆకుపాటి వెంకటేశ్‌కు ఘన సన్మానం




పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నెల్లూరు రోడ్ హైవే సమీపంలోని ప్రైవేట్ గ్రౌండ్‌లో పాస్టర్ జీవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సువార్త స్వస్థత మహాసభల్లో పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యుడు ఆకుపాటి వెంకటేశ్‌కు ఘన సన్మానం జరిగింది. ఆకుపాటి సేవలను గుర్తించి సభ నిర్వాహకులు శాలువా కప్పి స్మృతిచిహ్నాంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు సభ్యుడు ఆవుల నారాయణ, ఏసుదాసు, అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో రోడ్డు ప్రమాదం

రోడ్డుపై ఇసుక ట్రాక్టర్ ట్రక్కు నిలుపుదల

ట్రక్కును ఢీ కొట్టిన కారు - ఇరువురికి తీవ్ర గాయాలు

జాతీయ రహదారి మన్నం అపార్టుమెంట్ వద్ద ఘటన



చీరాల, మేజర్‌న్యూస్: రోడ్డుపై నిలుపుదల చేసిన ఇసుక లోడుతో ఉన్న ట్రక్కును కారు ప్రమాదవశాత్తు ఢీకొనడంతో ఇరువురికి తీవ్ర గాయాలైన సంఘటన చీరాల జాతీయ రహదారిలోని మన్నం అపార్ట్మెంట్ సమీపంలో శుక్రవారం జరిగింది. క్షతగాత్రుల కుటుంబ సభ్యురాలు అమృత తెలిపిన వివరాల ప్రకారం..తాము హైదరాబాదులో నివాసముంటున్నామని అయితే చిన్న గంజాంలో ఉంటున్న వారి మామయ్య ఇంటికి సెలవులు కావడంతో వచ్చామన్నారు.కాగా బాపట్ల జిల్లా, కప్పలపాలెంలో ఉంటున్న నానమ్మ ఇంటికి శుభకార్యం నిమిత్తం హాజరయ్యేందుకు చినగంజం నుండి కారులో బయలుదేరామన్నారు. అయితే మనం అపార్ట్మెంట్ సమీపంలో రోడ్డుపైన ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ ఇసుక లోడుతో ఉన్న ట్రక్కు పంచర్ పడటంతో అక్కడే రోడ్డుపై అడ్డంగా నిలుపుదల చేశారన్నారు.ఈ నేపథ్యంలో తాము ప్రయాణిస్తున్న కారు ఏపి28బిఆర్2212 ప్రమాదవశాత్తు ట్రక్కును ఢీకొనడంతో రోడ్డు ప్రమాదం జరిగిందని అన్నారు.ఈ ప్రమాదంలో కుటుంబ సభ్యులైన సీతారామరెడ్డి, లలితలకు తీవ్ర గాయాలు కాగా మరో ముగ్గురికి స్వల్ప గాయాలు అయ్యాయన్నారు. పరిస్థితి గమనించిన స్థానికులు 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు అన్నారు. ఇది ఇలా ఉండగా ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు పెడుతున్న అక్రమంగా ఇసుకను తరలించే దళారులు ఇసుక రవాణాను మాత్రం ఆపడం లేదు. జాతీయ రహదారిలో మితిమీరిన వేగంతో,కనీసం ఇసుక పైన పట్టాలు కట్టుకోకుండా ఆ ఇసుక గాలికి వాహనదారుల కళ్ళలో పడి ప్రమాదం జరిగిన ఘటనలు లేకపోలేదు.ఇంత జరుగుతున్న ధర్జాగా ఇసుక రవాణా చేస్తూ పలు రోడ్డు ప్రమాదాలకు సైతం కారకులవుతున్నారు. పట్టపగలే అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నప్పటికీ అధికారులు మాత్రం మౌనంగా ఉండటం గమనార్హం.

## లక్ష్మీకుమారి సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలి

పదవీ విరమణ సభలో మోహన్‌రావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నెరేళ్ల లక్ష్మీ కుమారి సేవలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని బాపట్ల సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ టి.మోహన్‌రాజు అన్నారు. శుక్రవారం స్థానిక రామ్ నగర్‌లోని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కార్యాలయంలో సూపరిండెంట్ లక్ష్మి కుమారి పదవీ విరమణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మోహన్ రాజు మాట్లాడుతూ సమాచార పౌర శాఖలో 38 సంవత్సరాలుగా అంకితభావంతో సూపరిండెంట్ సేవలందించారని ఆయన అన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖలో టైపిస్ట్ ఉద్యోగంలో చేరి అంచెలంచెలుగా సూపరిండెంట్ స్థాయికి ఆమె చేరారని ఆయన అన్నారు. ఉద్యోగులు కార్యాలయాలలో క్రమశిక్షణతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కార్యాలయ సూపరిండెంట్ లక్ష్మీకుమారిని పలువురు శాలువాలతో సత్కరించారు. కార్యాలయ సిబ్బంది, బంధుమిత్రులు ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డి.పి.ఆర్.ఓ ఆర్. నారాయణరావు, రీజినల్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ కార్యాలయ సూపరిండెంట్ నిర్మలాదేవి, సీనియర్ అసిస్టెంట్ పద్మావతి, ఒంగోలు డిపిఆర్ఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సుబ్బమ్మ, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కార్యాలయ సిబ్బంది స్వర్ణలత, గిరి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల సమరంలో కాంగ్రెస్

### కొండేపి పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థిగా వై.సురేఖ నామినేషన్ దాఖలు



కొండేపి, మేజర్‌న్యూస్: కొండేపి నియోజకవర్గంలో స్థానిక సచివాలయంలో కొండేపి పంచాయతీ ఎన్నికలకు కొండేపి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీపతి సతీష్ ఆధ్వర్యంలో అభ్యర్థి వై సురేఖ నామినేషన్ దాఖలు చేసింది. రిటర్నింగ్ అధికారికి నామినేషన్ అందజేశారు. పిసిసి ధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎన్నికలకు అభ్యర్థినీ పెట్టడం కోసం కొండేపి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుంటపల్లి శ్రీనివాసరావుకు జరుగుమల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెన్నారెడ్డి వెంకటేశ్వర్లుకు టంగుటూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బడుగు శశి కుమార్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రత్యేకంగా రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షుడు శ్రీపతి ప్రకాశంకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీపతి సతీష్ విలేకరులతో మాట్లాడుతూ రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం కాంగ్రెస్ వోట్ బ్యాంక్ మళ్లీ తిరిగి వస్తుందని అధికార పక్షం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తామని పేరుకే వైసీపీ ప్రతిపక్షం ఉన్న అందులో ఉన్న వాళ్ళందరూ దోషులని నిజమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తుంది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని సతీష్ తెలిపారు.

## పారిశుద్ధ్య పనులు నిర్వహణ పట్ల సంతృప్తి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మండలంలోని కె. పల్లెపాలెం గ్రామం నందు జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమం పనితీరును పర్యవేక్షించి, ఎంపీడీవో శ్రీకృష్ణ సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి. శ్రీకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో వేణు, పంచాయతీ కార్యదర్శి సంపత్ కుమార్ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణఆంధ్ర -స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం భాగంగా ఐవిఆర్ఎస్ గ్రామపంచాయతీగా ఎంపిక కాబడిన కే. పల్లెపాలెం గ్రామం నందు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ కార్యక్రమానికి సంబంధించిన పాంప్లెట్లు పంపిణీ చేసి, పారిశుద్ధ్య సిబ్బంది రిక్షాతో వచ్చినప్పుడు తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇవ్వాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో ఈఓఆర్డి వేణుగోపాలకృష్ణ మూర్తి, పంచాయతీ కార్యదర్శి సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రహెమాన్ సేవలు అమోఘం: వినుకొండ




ఒంగోలు, మేజర్‌న్యూస్: రహెమాన్ సేవలు అమోఘమని ఆంధ్రప్రదేశ్ ఐపీయం ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు కొనియాడారు. వైద్య ఆరోగ్యశాఖలో అత్యంత ప్రాధాన్యత కలిగిన ఐ.పియం డిపార్ట్‌మెంట్‌లో 40 సంవత్సరాల విధినిర్వహణలో అనేక అంచలంచెలుగా ఎదుగుతూ జిల్లా లేబొరేటరీ తిరుపతిలో సీనియర్ వాటర్ ఎనలిస్ట్‌గా పదవీ విరమణ స్ఫూర్తిదాయకం అన్నారు. కర్నూలు పట్టణంలో ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన పదవీవిరమణ అభినందన సభలో పాల్గొని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎనలిస్ట్ రాఘవరెడ్డి, తిరుపతి గెజిటెడ్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మద్దిలేటి, రీజనల్ లేబొరేటరీ కర్నూలు అధికారులు డాక్టర్ ఖురేషి, డాక్టర్ రమేష్, మాజీ సియస్ డాక్టర్ బి హిమబిందు, విజయ మోహన్ రెడ్డి, సాయి సుదర్శని, మురళి, శివకుమార్, సత్యనారాయణ, గంగాధర్, కె.ఆర్.కె.రెడ్డి, తిప్పుతున్న, మీరా, రామ్మోహన్, బుస్సప్ప పాల్గొన్నారు.





# మాట తప్పని ఎన్డీయే ప్రభుత్వం

- ప్రజల సంక్షేమం, అభివృద్ధికి తొలి ప్రాధాన్యత
- అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా యంత్రాంగం ప్రత్యేక చర్యలు
- చంద్రన్న సారథ్యంలో ప్రగతి పథంలో ఆంధ్రప్రదేశ్
- చిమట గ్రామంలో పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి డా. డోల శ్రీబాలవీరాంజనేయస్వామి

మర్రిపూడి, మేజర్‌న్యూస్: ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిబద్ధతతో అమలు చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చిమట గ్రామంలో మంత్రి డా డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పర్యటించి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను స్వయంగా అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల హామీలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకం ఒక్కొక్కటీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమన్నారు. గతంలో కుటుంబంలో ఒక బిడ్డకు మాత్రమే వర్తించే పథకాన్ని తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంత మందికి ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతున్నదని తెలిపారు. మహిళల పక్షపాతి అయిన ముఖ్యమంత్రి గతంలో మహిళల కష్టాలను చూసి దీపం పథకం ద్వారా గ్యాస్ స్టవ్ లు, సిలిండర్లు పంపిణీ చేశారని, ప్రస్తుతం దీపం- 2 పథకం ద్వారా ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఆగస్టు 15 నుండి రాష్ట్రంలోనీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ రోజు నుంచి రాష్ట్రంలో కొత్తగా లక్షా 8వేల 206 మందికి స్పౌజ్ పింఛన్లు అందిస్తున్నామన్నారు. జిల్లాలో 5వేల 174 మందికి, కొండపి నియోజక వర్గంలో 799 మందికి, మర్రిపూడి మండలంలో 95 మందికి, ఈ పంచాయతీ పరిధిలో 7 మందికి స్పౌజ్ పింఛన్లు ఇస్తున్నట్లు మంత్రి వివరించారు. రైతులకు అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం సహాయంతో కలిపి రూ 7,000 రైతులు ఖాతాకు ఆగస్టు 2న జమ చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, ఎస్‌సి కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, మండల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం మండలం ప్లీనం కార్యక్రమానికి అజయ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బండి వీరస్వామి మాట్లాడుతూ నేడు వెనకబడిన ప్రాంతంలో అభివృద్ధి లేకుండా ప్రత్యేక జిల్లా అని ఏర్పాటు చేస్తామన్నారు చూస్తే మార్కాపురంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేదు అలాగే ప్రభుత్వ డిగ్రీ లేదు మెడికల్ కాలేజ్ నిర్మాణాన్ని ప్రారంభించి దాని మధ్యలోనే ఆపేసి దాని గురించి ఇంకా ప్రస్తావనే లేకుండా గవర్నమెంట్ ముఖ్యమంత్రి వచ్చేలారు డిప్యూటీ ముఖ్యమంత్రి వచ్చేలారు అయినా గాని మెడికల్ కాలేజీ గురించి మాట్లాడలేదు వినకపోయినా ప్రాంతంగా కేంద్రం గుర్తించినప్పటికీ అభివృద్ధి పనులను చేపట్టగా పోగా విద్యార్థులకి విద్యను దూరం చేసే మార్గంలో టెన్త్ క్లాస్ వరకు చదువుకున్న ఆపై చదువుకోవాలంటే పోతి ఇతర ప్రాంతాలకు చదువుకోండి డబ్బులు ఉంటే మార్కాపురంలో చదువుకోండి అనే విధంగా గవర్నమెంట్ నడుచుకుంటుంది జూనియర్ కాలేజ్ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేస్తే పేద విద్యార్థులకు చదువు అందుతుందని మాట్లాడారు. మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సోమయ్య మాట్లాడుతూ విద్యార్థులందరూ చదువుల్లోనూ పోరాటాలను చురుగ్గా పాల్గొనాలని విద్యార్థులందరూ వాళ్ళ హక్కుల కోసం చదువు కోసం పోరాడాలని అన్నారు. విద్యార్థుల స్లోగన్ చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదాన్ని విద్యార్థులకు చెప్పి దాని అర్థం విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పారు. నూతన కార్యదర్శిగా సుదీప్, అధ్యక్షులుగా నాగరాజు, ఉపాధ్యక్షుడిగా సుబాకర్, గంగాంజి, ఆర్. శివరాజ్, సహాయ కార్యదర్శిగా అజయ్, నవీన్, కమిటీ సభ్యులను 13మందితో ఎన్నుకోవడం జరిగింది.

## బొద్దికూరపాడు గ్రామవాసి కానిస్టేబుల్‌గా ఎంపిక



తాళ్ళూరు మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దికూరపాడు గ్రామానికి చెందిన షేక్ రబ్బాని( తండ్రి.) మస్తాన్ వలి. ఏపీ ఎస్పీ డిపార్ట్మెంట్ వారు నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలలో దేహదారుఢ్య పరీక్షలలో, ఎగ్జామ్ లో 115 మార్కులు సాధించి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సంపాదించారు. అందరితో కలుపుగోలుగా ఉంటూ గ్రామంలో హిందూ ముస్లిం ఐక్యతని పెంపొందించే దిశగా కార్యక్రమాలు చేపడుతూ ఉండే రబ్బాని పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించడం పట్ల మిత్రులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లాలో సారథ్యం పర్యటనను విజయవంతం చేయండి : డాక్టర్ ఏలూరి



మార్కాపురం, మేజర్‌న్యూస్: తెలుగువారి గుండెల్లో కాషాయ జెండా జేజేలు మోగించేందుకు బీజేపీ చేపట్టిన మహాయాత్ర "సారథ్యం" రెండో విడత రాష్ట్ర పర్యటన ఈ నెల 7న ప్రకాశం జిల్లాలోకి ప్రవేశించనుంది. ఈ సందర్భంగా సారథ్యం కార్యక్రమాలను విజయవంతం చేయాలని బీజేపీ కార్యకర్తలను కోరారు. ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్. మాధవ్ నాయకత్వంలో ఈ యాత్ర రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతోందని ఈ నెల 7న జిల్లాలోకి ప్రవేశిస్తుందని చెప్పారు. సారథ్యం యాత్ర ముఖ్యఉద్దేశం కార్యకర్తల్లో జాతీయవాద భావాలను బలపరిచే విధంగా, వారికి వికసిత భారత దిశగా స్పష్టమైన దిశానిర్దేశం ఇవ్వడమే," అన్నారు. ఇంకా మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఈ యాత్ర ద్వారా కార్యకర్తలకు అవగాహన కల్పించబడుతుంది. ఇదే సమయంలో ప్రజల్లో కూడా మోదీ దృఢ సంకల్పం, దేశ అభివృద్ధికి బీజేపీ వహిస్తున్న పాత్రను విస్తృతంగా పరిచయం చేయనుందని అన్నారు. జిల్లాలో జరిగే సారథ్యం శోభాయాత్రలో ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త, హిందూ బంధువులు కూడా సమూహంగా పాల్గొనాలని ఆయన కోరారు. ఈ యాత్రను విజయవంతం చేయడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.

## తోకపల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: పంచాయతీ కార్యాలయం నందు ఇద్దరు లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన వితంతు పింఛన్‌లను లబ్ధిదారులకు అందజేసిన మాజీ సర్పంచ్ నరాల శ్రీనివాసులు, నరాల వెంకట నారాయణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జాజుల నారాయణ, మైలా నాగయ్య, చేతుల నాగరాజు,నరాల నరసింహ రావు, కొండ నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.







# పేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా

**45 మందికి రూ. 48,92,761ల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు**

**లబ్ధిదారులకు నగదు చెక్కులను పంపిణీ చేసిన ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి**

ఒంగోలు, మేజర్‌న్యూస్: పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆరోగ్య అండగా నిలుస్తుందని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. 45 మందికి రూ. 48,92,761లక్షల రూపాయల విలువ సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయ్యింది. శుక్రవారం మాగుంట కార్యాలయంలో లబ్ధిదారులకు నగదు చెక్కులను మాగుంట పంపిణీ చేశారు. ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధానత్య ఇస్తుందన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా వివిధ రకాల ప్రభుత్వ వైద్య సేవలు పేదల కుటుంబాలకు అందుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు ఉన్నారు.

## హయ్యర్ బస్సు డ్రైవర్లపై డిపో మేనేజర్ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి: సిఐటియు



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల ఆర్టీసీ డిపో మేనేజర్ హయ్యర్ బస్సు డ్రైవర్ల పట్ల మొండి వైఖరి అవలంబిస్తుందని వారిపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని చీరాల సీఐటీయూ కార్యదర్శి ఎం వసంతరావు అన్నారు. ఆన్ కాల్ రిక్రూట్మెంట్‌లో హయ్యర్ బస్సు డ్రైవర్లకు ప్రాధాన్యత ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ శుక్రవారం స్థానిక బస్టాండ్ ఆవరణంలో హయ్యర్ బస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మెరుపు సమ్మె చేపట్టారు.వీరి పోరాటానికి సిపిఎం పట్టణ కార్యదర్శి ఎన్.బాబురావు మద్దతు తెలిపారు.ఈసందర్భంగా సీఐటీయూ కార్యదర్శి ఎం.వసంతరావు మాట్లాడుతూ చీరాల డిపోలో సుమారు 40 హయ్యర్ బస్సులు నడుస్తున్నాయని, వాటిని నమ్ముకొని సుమారు 90 మంది డ్రైవర్లు గత 15 ఏళ్లుగా ఆన్ కాల్ విధుల్లో కొనసాగుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బస్సుకు ముగ్గురు చొప్పున ఆన్ కాల్ రిక్రూట్మెంట్‌లో హైయర్ బస్సు డ్రైవర్ లను తీసుకుంటామని హామీ ఇచ్చి వారి పేర్లు ఇవ్వాలని యూనియన్ నాయకులకు కోరటంతో వారు ఆనందం వ్యక్తం చేస్తూ యూనియన్ నాయకులు సమ్మె విరమించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు వై.నాగిరెడ్డి, కార్యదర్శి మాణిక్యరావు, ఎం శివయ్య, వలి, రమేష్,పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సలనూతల శివాలయంలో ప్రత్యేక పూజలు

కొనకనమిట్ల మేజర్‌న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేస్తుందని. వారందరూ అగ్నిపునీతులుగా బయటకు వచ్చి ప్రజా సేవకు అంకితమవుతారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని సలనూతల గ్రామంలో మాజీ సర్పంచ్ అన్నపురెడ్డి వెంకటేశ్వరరెడ్డి



అలియాస్ చిన్నపరెడ్డి అధ్వర్యంలో సలనూతల రామలింగేశ్వరస్వామి శివాలయంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి మధు చెవిరెడ్డి భాస్కరరెడ్డి, అన్నా రాంబాబుకు అంతా మంచి జరగాలని వారి పేరున ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం వెలుపల ముఖ్య అతిధిగా పాల్గొన్న వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఇన్చార్జ్ చెవిరెడ్డి భాస్కరరెడ్డితో పాటు ఇతర పార్టీ నాయకులు అక్రమ కేసుల నుంచి అగ్నిపునీతులుగా బయటపడాలని. అన్నా రాంబాబు పుట్టిన రోజును పురస్కరించుకుని, పార్టీ అభివృద్ధి చెందాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు చెప్పారు. వర్గాలు సకాలంలో కురిసి రైతులు, రైతు కూలీలతో పాటు ఇతర ప్రజానీకం అందరూ చల్లగా ఉండాలని కోరుకుంటూ గంగమ్మ తల్లి ఆలయంలో కూడా పూజలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సానికొమ్ము వెంకట సుబ్బారెడ్డి. ముక్కు వెంకటేశ్వరరెడ్డి. ముమ్వ అనంతరెడ్డి, బత్తుల చిన్న శ్రీను ముమ్వా వెంకటేశ్వరరెడ్డి(పెద్దోడు), ముమ్వా వెంకటేశ్వరరెడ్డి, శ్యామల లక్ష్మిరెడ్డి, పిక్కిలి పెద కాశయ్య, దేవిరెడ్డి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సర్టిఫికేట్లు ప్రదానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని మంగమూరు రోడ్డులో ఉన్న ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా సంస్థ కార్యక్రమాల్లో పాల్గొన్న వాలంటీర్లకు శుక్రవారం సర్టిఫికేట్లు అందజేశారు. కళాశాల డైరెక్టర్ ప్రిన్సిపల్ వై. సత్యన్నారాయణరెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమంలో ఆంధ్రకేసరి విశ్వ విద్యాలయం ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ హర్ష ప్రియతమ్ కుమార్ హాజరైయ్యారు. విద్యార్థి దశ నుండే సేవా కార్యక్రమాలను అలవాటు చేసుకోవాలని సూచించారు. ఎం. రాహుల్, డి. చంద్ర మాదవ్, కె. గాయత్రి, కె. సుజాతలకు సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రతినిధులు టి.రాజేంద్రబాబు, పి.నీలిమ, పి.రవితేజ, ఎస్కె నిరూష్, వైస్ ప్రిన్సిపల్ టి.రాజశేఖరరెడ్డి, అధ్యాపకులు ఆర్.జోసఫ్, పార్థసారధి, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన పింఛన్లు పంపిణీ



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలో శుక్రవారం నూతన పింఛన్లను అధికారులు ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు మండలంలోని కుందుర్రు మక్కిన వారి పాలెం సజ్జాపురం గ్రామాలలో సంతమాగులూరు ఏఎంసి చైర్మన్ తేలప్రోలు రమేష్‌బాబు నూతన లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా స్పోజ్ పింఛన్లను పంపిణీ చేస్తున్నామని సమాజంలోని అన్ని వర్గాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అవ్వ తాతలకు అండగా ఉండేందుకు సామాజిక పింఛన్లను మూడు వేల నుండి నాలుగు వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే సాధ్యమైందని అన్నారు పుట్ట వారి పాలెం గ్రామంలో లబ్ధిదారులకు నూతన పింఛన్లను గ్రామ సర్పంచ్ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు సన్నెబోయిన గురు యాదవ్ పంపిణీ చేశారు. ఎండిఓ జ్యోతిర్మయి కంచేటి మురళి కుప్పక కొండలు నాగుబోతు శ్రీను పాల్గొన్నారు.

## తొలిరోజే 92.68 శాతం పింఛన్లు పంపిణీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని 17 సచివాలయ పరిధిలో 6048 మంది పెన్షన్ దారులకు పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉండగా తొలిరోజే 5605 మందికి పెన్షన్లు పంపిణీ చేసి 92.68 శాతం పూర్తయినట్లు ఎంపీడీవో కె.రాఘవేంద్ర తెలిపారు. 17 సచివాలయాల పరిధిలో 443 మందికి పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. బండ్లమూడి సచివాలయ పరిధిలో 14 మందికి, బూదవాడలో 18మందికి, చంద్రపాడులో69, మందికి, చినరావిపాడు లో 20, మందికి, దేవరపాలెం లో 34 మందికి, గాడిపర్తివారి పాలెంలో 10 మందికి, గోనుగుంటలో 35 మందికి, ఇలపావులూరులో 18 మందికి, కె.వి పాలెం లో 31 మందికి, మంచికలపాడులో 16 మందికి, నిప్పట్లపాడులో 20 మందికి, పి నాయుడుపాలెంలో 21 మందికి, పల్లామల్లిలో 69 మందికి, పులికొండలో 12మందికి, ఆర్ ఎల్‌పురంలో 16 మందికి, రామచంద్రాపురంలో 28 మందికి, తొర్రగుడిపాడు సచివాలయ పరిధిలో 10 మందికి పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉందని ఎంపీడీవో రాఘవేంద్ర తెలియజేశారు.

## సూపర్ సిక్స్ పథకాల అమలుకు కూటమి కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే కందుల



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: సూపర్‌సిక్స్ పథకాల అమలులో ప్రభుత్వము కట్టుబడి ఉందని, ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు కృషి చేస్తుందని ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం కొనకల మెట్లలో ఎన్టీఆర్ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. భర్తలు చనిపోయిన స్థానములో వారి భార్యలకు నూతనంగా మంజూరు అయినా పింఛన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైనవారికి అందించడం జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. వైసిపి నాయకుల తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ మోరబోయిన బాబురావు, మాజీ వైస్ ఎంపీపీ శానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, ఎలుగొండ ఆలయ మాజీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి జవాజి భాషాపతి నాయుడు, బిసిసెల్ నాయకులు అంకాల రోశయ్య, పునుగోటి వెంకటేశ్వర రెడ్డి, ఏంపాటి శ్రీకాంత్ రెడ్డి,ముక్కలా కాల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఈ ఓ ఆర్ డి శ్రీదేవి, సిపిఎం సుధాకర్ రావు, పలువురు అధికారులు పాల్గొన్నారు. వెలుగు ద్వారా మంజూరైన కూరగాయల విత్తనాల పా కేట్లను ఎమ్మెల్యే కందుల పంపిణీ చేశారు.

## గిరిజన మహిళలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

**కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అండ్రా మాల్యాద్రి డిమాండ్**



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పంచాయితీ పరిధిలోని బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాన్ని అణచడం కోసం ప్రభుత్వ చర్యలలో భాగంగా రామకృష్ణాపురం ముగ్గురు గిరిజన మహిళలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని,కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్రా మాల్యాద్రి ప్రభుత్వాన్ని నాడిక్కడ డిమాండ్ చేశారు.రిమాండ్‌లో ఉండి బయటకు వచ్చిన గిరిజన మహిళలు మల్లవరపు లలితకు మారి,మానికల శిరీష,మానికల సుజాతలను శుక్రవారం పరామర్శించారు.కుటుంబసభ్యుల మధ్య జరిగిన వివాదాన్ని ఆసరాగా చేసుకుని ఈ ఉద్యమాన్ని నీరు కా ర్చడం కోసం రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులపై దుర్మార్గంగా అక్రమ కేసులు మోపటం సరైందికాదని మాల్యాద్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించడం, బెదిరింపులతో దౌర్జన్యాలతో, అక్రమ కేసులతో ఉద్యమాన్ని ఆపలేరని ఈ ఉద్యమం మరింతగా ముందుకు పో తుందని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.గిరిజనులకు న్యాయం జరగాలంటే ఎస్సీ ఎస్టీ జాతీయ కమిషన్ చైర్మన్ వెంటనే రామకృష్ణాపురం గిరిజనకాలనీ సందర్శించి వాళ్లకి న్యాయం జరిగేటట్టు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో భగత్‌సింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి మల్లెల రమేష్, గ్రామస్తులు, కొమరగిరి వెంకటేశ్వర్లు, మల్లవరపు అంక మ్మరావు,వీసం సుజాత, కత్తి సుజాత, మాణికుల వెంకటేశ్వర్లు, మహేష్, పద్మ, రాణి పాల్గొన్నారు.

## నూతన పింఛన్లు పంపిణీ చేసిన అనిల్

పొదిలి, మేజర్‌న్యూస్: ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టమ్మకంగా చేపట్టిన నూతన పెన్షన్ల పంపిణి కార్యక్రమం ను శుక్రవారం మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు పొదిలి మండలం కుంచెపల్లి గ్రామ పంచాయతీలోని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ పంపిణీ చేశారు. గతంలో



ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నూతన పింఛన్లను అమలు చేసిందన్నారు. కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు పేరం గోవిందరెడ్డి, వెంకట కోటయ్య, తాలూరి నాగేష్, పంచాయతీ కార్యదర్శి ప్రసన్నకుమారి గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: బిడ్డకు మొదటి టీకా తల్లిపాలే అని నవజాతి శిశువులకు పాలిచ్చే విధానం తల్లిపాలు పట్టడంలో వచ్చే సమస్యలలో తల్లులకు ఎలాంటి సహాయం అనేది సిడిపిఓ ఎం.అనసూయ తెలియజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని అచ్యుతాపురం, నిజాంపట్నంలోని శివపురం అంగన్వాడి కేంద్రాలలో పల్లపట్ల ప్రాజెక్ట్ సిడిపిఓ అనసూయ ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన దగ్గర నుండి ఆరు నెలల తర్వాత అనుబంధ పోషణ ఆహారాన్ని ఇస్తూ బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చేవరకు తల్లిపాలు ఇస్తూనే ఉండాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్లు పిఏబి ప్రసూన, వెంకటరత్నం, అంగన్వాడి కార్యకర్తలు వరలక్ష్మి, జి.శ్రావణి, ఉష, గాయత్రి, విజయలక్ష్మి, రాజేశ్వరి, తల్లులు పాల్గొన్నారు.



## వెల్లటూరులో పింఛను పంపిణీలో టిడిపి శ్రేణులు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామంలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ మరియు కొత్తగా మంజూరైన వితంతు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వాకా శేష బాబు,వెల్లటూరు టీడీపీ అధ్యక్షుడు కాట్రగడ్డ నాగమల్లేశ్వర రావు,టిడిపి వెల్లటూరు క్లస్టర్ చైర్మన్ మోటూరు పుణ్యశ్రీనివాస కుమార్,కొల్లి రాజశేఖర్, పమిడిముక్కల సాంబశివరావు, గొట్టిపాటి కృష్ణారావు,వెల్లటూరు సర్పంచ్ బొజ్జ రవి,డొక్కా రామస్వామి, పోతార్లంక రాజేష్,కేతావత్ రమేష్ తదితర టిడిపి కార్యకర్తలు అభిమానులు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## నూతన పింఛన్లను పంపిణీ చేసిన తెదేపా శ్రేణులు

అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని మణికేశ్వరం గ్రామంలో స్పౌజ్ కేటగిరీ ద్వారా నూతనంగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను తెదేపా శ్రేణులు సచివాలయ సిబ్బంది తో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో భర్త చనిపోయిన ఒక్క మహిళకు స్పౌజ్ ఫింఛన్ ఇవ్వలేదన్నారు. ఏవైనా కారణాల వలన రెండు నెలలు ఫింఛన్ తీసుకోకపోయినా 3వ నెల అన్నీ కలిపి ఇస్తున్న మంచి ప్రభుత్వము కూటమి ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, బడావలి, మీరావలి, అల్లడి వెంకట్రావు, రవి, పున్నయ్య, రవీంద్ర, ప్రసాద్, అనీల్, ముస్తఫా, శివ, అజ్మతుల్లా, రఘు, రామారావు, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని రెండు అంగన్వాడీ కేంద్రాలలో వేమూరు నియోజకవర్గ అంగన్వాడి యూనియన్ సంఘ అధ్యక్షురాలు, భట్టిప్రోలు ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వర రావు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ చిన్నారులకు అందిస్తున్న ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సంఘ మండల అధ్యక్షురాలు కౌతరపు పద్మావతి, అంగన్వాడి కేంద్రాల టీచర్లు భద్రకాళి,బి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పేద వర్గాలకు అండగా కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే నక్కా



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలోనే పేద వర్గాలకు ఎల్లప్పుడూ అండగా కూటమి ప్రభుత్వం వెన్నంటి ఉంటుందని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన భట్టిప్రోలులో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన సభలో నూతనంగా మంజూరైన వితంతు పెన్షన్లను ఎమ్మెల్యే ఆనందబాబు అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం-అభివృద్ధి రెండు కళ్ళుగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. వృద్ధాప్య పెన్షన్లను ప్రవేశపెట్టింది తెలుగుదేశం ప్రభుత్వమేనని,అప్పటి ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు పద్మశ్రీ నందమూరి తారక రామారావు ప్రవేశపెట్టగా అనంతరం ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు 2000 రూపాయలకు పెంచడం జరిగిందని,అదే పించను నేడు 4000 రూపాయలకు పెంచిన ఘనత టిడిపి ప్రభుత్వాని దేనన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ వేణుగోపాల రావు,డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, తహసిల్దార్ ఎం శ్రీనివా సరావు, ఎంపీడీవో ఎస్ వెంకటరమణ, వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్ పర్సన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణకుమారి,గ్రామ కార్యదర్శి యం నాయక్,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వాకా ఆనంద శేషుబాబు,మాజీ మండల వైస్ ఎంపీపీ ఎడ్ల జయసీలరావు,వెల్లటూరు సాగునీటి సంఘం ఉపాధ్యక్షులు డొక్కు శ్రీనివాసరావు,ఆదిన బసవన్నయ్య,డొక్కు శ్రీనివాసరావు, అధికారులు టిడిపి నాయకులు,కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో తెదేపా నేతలు



అద్దంకి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చన తరువాత స్పౌజ్ కేటగిరిలో అందిస్తున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. అద్దంకి పురపాలక సంఘ వార్డు సచివాలయాల పరిధిలో జరుగుతున్న పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆయా ప్రాంతాలలోని తెదేపా నేతలు పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. 15వ వార్డులో మంజూరైన ముగ్గురు వితంతువులకు పింఛన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ సమన్వయ కమిటీ మెంబర్ చుండూరి మురళి సుధాకర్ రావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అది.కార ప్రతినిధి అంకం నాగరాజు, 16వ వార్డు ఇంచార్జ్ ఎర్రాకుల రామాంజనేయులు, పబ్బి శెట్టి శ్రీనివాసరావు, గోరంట్ల అచ్చయ్య, బీజేపీ నాయకులు విద్యాసాగర్, బొప్పూడి లక్ష్మీనారా యణ, బాణాల రవికుమార్, సామా చంద్రశే ఖర్, మోహన్, సచివాలయ కార్యదర్శి మౌనిక, వీఆర్వో విజయ, శివాజీ తదితరులు ఉన్నారు. నాల్గవ వార్డు పరిధిలో మంజూరైన స్పౌజ్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ మాగులూరి తిరుపతమ్మ పాల్గొని పంపిణీ చేశారు.

## యువ నిర్మాణ ప్రోగ్రాం ప్రారంభం



రేపల్లె మేజర్‌న్యూస్: తృతీయ సంవత్సరం చదువుచున్న విద్యార్థులందరూ తప్పని సరిగా యువ నిర్మాణ్ పోగ్రామ్ లో రిజిస్టర్ అయి ఈ పోగ్రాము ద్వారా ప్రభుత్వ ప్రవేటు ఉద్యోగాలు సాధించాలని ఏ.బి.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సి రవిచంద్ర కుమార్ సూచించారు. శుక్రవారం స్థానిక శ్రీ ఏ.బి.అర్ ప్రభుత్వ డిగ్రీకళాశాల, రేపల్లెలో అంజనాస్ పౌండేషన్ అవనిగడ్డ వారు యువ నిర్మాన్ పోగ్రాముని లాంచ్ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.రవి చంద్ర మాట్లాడుతు ఈ ప్రోగ్రామ్ ను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంజనాస్ ఫౌండేషన్ సీఈవో వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ యువనిర్మాణ్ ముఖ్య ఉద్దేశ్యం తృతీయ సంవత్సరం చదువు చున్న విద్యార్థులందరికి ఇంటర్నషిప్స్, ట్రైనింగ్, ప్లేసుమెంట్స్ కల్పించటం కాంపిటేటివ్ పరీక్షలకు కోచింగ్ యివ్వటం అన్నారు. కార్యక్రమంలో అంజనాస్ ఫౌండేషన్ ఛైర్మన్ బి. నవీన్ మాట్లాడు తూ కాంపిటేటివ్ పరీక్షలకు సంబంధించి కోచింగ్ మెటిరియల్ ఉచితంగా అందజేస్తామని తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డా. ఎమ్ నరసయ్య, ఏపీ ఎస్ ఎస్ డి సి కోఆర్డినేటర్ బి. కోటేశ్వరరావు , ఈ ఎస్‌సి కోఆర్డినేటర్ మాధవి, చరిత్ర అధ్యాపకులు డాక్టర్ ఎమ్. దాసు తదితరులు పాల్గొ న్నారు. అనంతరం అంజనాస్ పౌండేషన్ వారు వక్తృత్వం పోటీలు నిర్వహించి పాల్గున్న విద్యా ర్థులందరికి ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేసినారు.



## ప్రజా సంక్షేమ ప్రభుత్వ లక్ష్యం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో నూతనంగా మంజూరైన వితంతువు పింఛన్‌ను సచివాలయ అధికారులతో కలిసి గ్రామ సర్పంచ్ చాట్ల నాగమణి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కనీశెట్టి రామలక్ష్మయ్య, పార్లమెంటు కార్యవర్గ సభ్యులు వల్లభనేని సుబ్బయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వల్లపనేని సుబ్బయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. అందులో భాగంగా పింఛన్ పొందుతూ భర్త మరణించిన వితంతువులకు కూటమి ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పింఛన్ అందించి వారి ఆర్థిక అభివృద్ధికి పాడుపడడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరి, గోపిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, సానే ఆంజనే యులు, చాట్ల ఇమ్మానుయేలు, తోట కృష్ణ, జాస్తి గిరి బాబు, పి.సూర్య నారాయణ, జి.రామిరెడ్డి, తోట ఆంజనేయులు, మోహన్‌రావు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి శాంతి కల్యాణం

అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానము నందు స్వామివారి జన్మ నక్షత్రం అయినటువంటి స్వాతి నక్షత్రం సందర్భంగా శుక్రవారం స్వామి వారికి శాంతి కళ్యాణ మహోత్సవము కన్నుల పండువగా జరిగింది. వివాహ, ఆరోగ్య, సంతాన, కుజదోష సమస్యల నివారణకు ఈ కళ్యాణ క్రతువులో పాల్గొన్నచో దోష నివారణ జరుగునని అర్చక స్వాములు తెలియజేశారు. ప్రతినెల స్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజున ఈ కళ్యాణము జరపబడుతుందనీ, ఈ కళ్యాణంలో పాల్గొను దంపతులు 1116/- చెల్లించి కళ్యాణంలో పాల్గొనగలరనీ ఆలయ ఈఓ మద్దినేని శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం భక్తులందరికీ ప్రసాదం అందించారు.



## దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు రథం సెంటర్లోని శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో శ్రీ రాజ్యలక్ష్మి భజన మండలి వారి ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించబడింది. శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం లో వేంచేసి ఉన్న శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి సన్నిధిలో శ్రావణ శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని సకల సౌభాగ్య సంపత్తులు ప్రసాదించే వరలక్ష్మీ వ్రతాన్ని మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని దేవాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మానేపల్లి శైలజ కుమారి మాట్లాడుతూ శ్రవణా నక్షత్రం విష్ణు నక్షత్రం కాబట్టి విష్ణు పత్ని అయిన లక్ష్మీదేవి శక్తిస్వరూపిణి అయిందన్నారు. అందుకే ఆమెను ధనలక్ష్మి.ధాన్యలక్ష్మి,సంతాన లక్ష్మి,ఇలా ఇష్టసంపదలు ఇచ్చే ఆ తల్లి అష్టలక్ష్మీ ని వరదాయిని వరలక్ష్మీ అయిన అమ్మవారికి ఈ వ్రతం ప్రీతి దాయకం కాబట్టి ఈ కార్యక్రమాన్ని సామూహికంగా నిర్వహించడం జరిగిందని శైలజ కుమారి అన్నారు. వరలక్ష్మీ వ్రతాలను బ్రహ్మశ్రీ మురికిపూడి దుర్గాప్రసాద్ శర్మ జరిపించారు. ఈకార్యక్రమంలో శ్రీ రాజ్యలక్ష్మి భజన మండలి సభ్యులు అయిన మానేపల్లి శైలజ,మానెపల్లి ఉమామహేశ్వరి,బూర్లె అరుణకుమారి,కొల్లూరు అనూష,కోట యశోదా దేవి,దర్శి శశి,మానెపల్లి శశికళ,కాళంగి హేమలత తదితరులు పాల్గొన్నారు. పూజకు విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగిందని ఆమె తెలిపారు.

# బిజెపి సహకారంతోనే ఏపి అభివృద్ధి: అన్నం సతీష్



బాపట్ల, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ సహకారంతోనే రాష్ట్రం అన్నీ విధాలుగా అభివృద్ధి చెందుతుందని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం స్థానిక భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ నేతృత్వంలో జరుగుతున్న సారథ్యం కార్యక్రమంపై ఆయన వివరించారు. ఈ సందర్భంగా అన్నం సతీష్ మాట్లాడుతూ యువ నాయకుడు పివిఎన్ మాధవ్‌ను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక చేసుకోవడం శుభ పరిమాణం అన్నారు. ఆయన నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందడంతో పాటు నూతన ఉత్తేజానికి నిదర్శం గా పనిచేస్తున్నారన్నారు. సారథ్యం కార్యక్రమంలో భాగంగా ఈ నెల ఆరో తారీకు రాష్ట్ర అధ్యక్షుడు బాపట్ల కు వస్తున్నారని, దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల కుటుంబాలను, ప్రముఖుల కుటుంబాలను పరామర్శిస్తారు. అన్నారు. పెద్ద ఎత్తున జరిగే ఈ కార్యక్రమానికి జిల్లాలో ఉన్న భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనే విజయప్రదం చేయాలని కోరారు. బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే కదిరిని కలసిన దేవస్థానం చైర్మన్ గుత్తిరాజా

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావును పామూరు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, అయ్యప్పస్వామి దేవస్థానం చైర్మన్ గుత్తి రాజా కలిశారు. శుక్రవారం శీలంవారిపల్లె నివాసంలో కదిరి బాబురావును కలిసిన గుత్తిరాజా ఈనెల పదవతేదీ ఆదివారం తమ కుమార్తె శ్రీదివ్య వివాహం సందర్భంగా తప్పనిసరిగా వచ్చి పెండ్లి కుమార్తెను ఆశీర్వదించాలని శుభలేఖ అందజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు, కదిరి పార్థసారథి, కె.పి.నాయుడు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.



## కస్తూర్బా పాఠశాలకు కుర్చీలు బహుకరణ

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం అవసరాలు గుర్తించిన కనిగిరి నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షుడు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు పందిటి హరీష్ తన స్వంత ఖర్చుతో రూ.10 వేల విలువైన కుర్చీలు అందించారు. చదువుకోసం చేసిన ఈ సహాయానికి పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కటకం సజన, సిబ్బంది, పానుగంటి చలపతి, పెసల నరసింహ, సోమిశెట్టి శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## 4న దివ్యాంగ పిల్లలకు వైద్య శిబిరం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని 18 సంవత్సరాల లోపు వయస్సు గల దివ్యంగ పిల్లలకు సమగ్ర ఆరోగ్య సేవలను అందించడమే లక్ష్యంగా బాపట్ల జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో చీరాల పట్టణంలోని ఏఅర్‌ఎమ్ పేరాల హైస్కూల్ నందు ఆగస్టు 4న నిర్వహిస్తున్న మెడికల్ ఆసెస్మెంట్ క్యాంపును మండలాల్లోని ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి బి.అజయ్ బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా బి.అజయ్ బాబు మాట్లాడుతూ బాపట్ల జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక శిబిరంలో మండలంలోని ప్రాథ మిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ఎయిడెడ్ పాఠశాలలోని 18 సంవత్సరాల లోపు వయస్సు కలిగి వైకల్యాలైన వినికిడి లోపం, దృష్టి లోపం, శారీరక అంగవైకల్యం ,మానసిక వైకల్యం, ఆటిజం, పుట్టుకతో వచ్చు పక్షవాతం కల వారికి ప్రత్యేక వైద్యనిపుణులచే వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉపకరణాలు అందించనున్నట్లు తెలి యజేశారు. ఈ క్యాంపుకు హాజరైయ్యే వారు తమ వెంట ఆధార్ కార్డు జిరాక్స్, సదరం సర్టిఫికేట్ జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని కోరారు. పూర్తి వివరాలకు భవిత ఉపా ధ్యాయులు డి.నాగా ర్జున, టి.బాలకృష్ణ 9866497809 నెంబర్‌ని సంప్రదించా లన్నారు.

## బాబు షూరిటీ మోసం గ్యారెంటీలో బుర్రా



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మన్నేటికోట పంచాయతీలోని ఎస్టి కాల నీ,కొత్తూరులో మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ చంద్రబాబు, కూటమి ప్రభుత్వం మోసపు హామీలు ఇచ్చి అవి నెరవేర్చకుండా ప్రజలను ఏవిదంగా మోసం చేశారో గ్రామంలోని ప్రజలకు వివరించారు. ఆయా గ్రామాల్లోని మహిళలు నుండి బుర్రా మధుసూదన్ యాదవ్‌కి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నన్నం పో తురాజు,రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ జాయింట్ సెక్రెటరీ వెలి చర్ల ధనకోటి, రాష్ట్ర బూతు జాయింట్ సెక్రెటరీ జి.గంగి రెడ్డి, రాష్ట వైయస్సార్ టీచర్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు జాలిరెడ్డి నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షుడు చంద్రమౌళి గ్రీవెన్స్ అధ్యక్షుడు వై.నాగభూషణం, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు పండించాలి



టంగుటూరు, మేజర్ న్యూస్: పొగాకు పంటకు బదులుగా ప్రత్యామ్నా య పంటలు పండించాలని జాతీయ వాణిజ్య పంటల పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ జీ.ప్రసాద్ బాబు పేర్కొన్నారు మండలంలోని ఎం నిడమానూరు గ్రామంలో వ్యవసా యశాఖ ఆధ్వర్యంలో ఆత్మవారి సౌజన్యంతో పొగాకు పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు అంశంపై రైతులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పొగాకు పంట సాగుకు ప్రత్యామ్నాయ పంటలుగా మినుము, పెసర, మొక్కజొన్న, సెనగ పంటల సాగు చేసుకోవచ్చని రైతులకు తెలిపారు. ఆత్మ బి.టి.ఎం. జీ. కృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ శాఖలలో నూతనంగా వచ్చే సాంకేతిక పరిజ్ఞానమును ఆత్మ ప్రాజెక్ట ద్వారా ఆయా శాఖల రైతులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి డి.యుగంధరరెడ్డి, పశు వైద్యధికారి డాక్టర్ ధనలక్ష్మి, వ్యవసాయధికారి వెంకటేశ్వర్లు తదితర్లు పాల్గొన్నారు అనంతరం పొందూరు గ్రామంలో రాసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గిద్దాం జీవన ఎరువుల వాడకాన్ని పెంచుకుందాం అనే అంశంపై రైతులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లి.కోటిలింగం, ఎం.పి.టి.సి. నాగేశ్వరరావు, శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకటేష్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ మయాంక్ తదితర్లు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి




గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశం శుక్రవారం గిద్దలూరు సిఐటియు కార్యాలయం నందు జి.రాజు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.ఆవులయ్య పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయం దెబ్బ తినడం, నిరుద్యోగ వ్యవస్థ పెరగడంతో చదువుకున్న యువత ప్రత్యాన్మయంగా తన కాళ్ళ మీద నిలబడేందుకు,కుటుంబాన్ని పోషించుకునేందుకు తక్కువ డౌన్ పేమెంట్ కట్టి ఆటో తెచ్చుకొని జీవనం సాగిస్తున్నారని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సర్వీస్ అందిస్తున్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులపై చిన్న చూపు చూపుతూ వివిధ రకాల టాక్సు, ఇన్సూరెన్సు, తదితర ఫైన్లు పెంచి ఆటో కార్మికులను ఆర్థిక సంక్షోభంలో నెట్టుతుందని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల్లా గానే ఆటో కార్మికులకు ఒక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆ సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు అందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. ఇటువంటి తరహా సంక్షేమ బోర్డు కేరళ రాష్ట్రంలో, తమిళనాడు రాష్ట్రంలో అమలైతుందని అటువంటి సంక్షేమ బోర్డు మన రాష్ట్రంలో కూడా ఆటో కార్మికులకు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 5వ తేదీన ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు ఎదుర్కొనే సమస్యల పైన సదస్సు జరుగుతుందని ఈ సదస్సులో ఆటో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. సమావేశంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఉస్మాన్, పి.బాల గురవయ్య, విజయవర్ధన్, రంగస్వామి, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధులకు పెన్షన్లు ఎంతో మేలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: వృద్ధాప్యంలోని వారికి పెన్షన్లు ఎంతో మేలు చేస్తాయని సర్పంచ్ పీతా శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండలం చింతాయపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆదేశాలతో స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు ఆధ్వర్యంలో నూతనంగా మంజూరైన పెన్షన్లు ను అందజేసిన గ్రామ సర్పంచ్ పీతా శ్రీనివాసరావు, నీటి సంఘాల నాయకులు దొప్పలపూడి రాజశేఖర్ ,సోమరౌతు మల్లిఖార్జున రావు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటికి పింఛన్లు పంపిణీ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశామని టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు మాడా శ్రీనివాసరావు తెలిపారు.కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలతో స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు ఆధ్వర్యంలో నూతనంగా మంజూరైన వితంతు పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, యూనిట్ ఇంచార్జి మాడా శ్రీనివాసరావు,గ్రామ పార్టీ అధ్యక్షులు మునిపల్లే చిన్న,నర్రావుల పున్నయ్య, మర్రి భవన్నారాయన, గరిగంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు



## టిడిపి ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం

టంగుటూరు, మేజర్‌న్యూస్: టిడిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సంక్షేమ ప్రభుత్వం అని మండల టిడిపి అధ్యక్షులు కామని విజయ్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 2019 నుండి ఆగిపోయిన 39 వితంతువుల పింఛన్లు చంద్రబాబు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీని చంద్రబాబు పెంచిన రూ.4వేలు పింఛన్లను ప్రతి నెల ఒకటో తారీఖున లబ్ధిదారులకు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఇస్తున్న పింఛన్లు పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతగానో ఆసరాగా ఉంటుందని తెలిపారు. గ్రామంలో ఇంకా ఎవరికైనా పింఛన్ రాకపోతే అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి పింఛన్లు వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ మద్దిరాల మమత, పంచాయతీ కార్యదర్శి హరిబాబు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ విజయవంతం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం 95 శాతం పూర్తి చేసినట్టు ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని 15 సచివాలయ పరిధిలో ఉన్న గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం సచివాలయ సిబ్బందిచే పంపిణీ చేసినట్టు ఆయన తెలిపారు. ప్రతినెల 1వ తేదీన వృద్ధులకు వితంతువులకు, వికలాంగులకు, చేనేత కార్మికులకు ఒంటరి మహిళలకు ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్టు ఎంపీడీవో గుర్తు చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం చేపట్టిన సచివాలయ సిబ్బందికి ఎంపీడీవో అభినందించారు.

సూర్య
www.suryaa.com



# పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛ్ కోటా క్రింద నూతనంగా మంజూరైన 79 పెన్షన్ లను స్థానిక అమరావతి గ్రౌండ్ లో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు .అలాగే మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు .ఈ సంధర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా పెన్షన్లు నగదును పెంచడమే కాకుండా ఒకటవ తేదీనే పెన్షన్లు పంపిణీ చేస్తున్నా మని అన్నారు .అలాగే పెన్షన్ తీసుకుంటున్న భర్త చనిపోతే వారి భార్యలకు మరుసటి నెల నుండి పెన్షన్ అందిస్తున్నట్లు తెలిపారు .ఈనెల 2 న సీఎం చంద్రబాబు చేతులు మీదుగా అన్నదాత సుఖీభవ క్రింద రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు చెప్పారు .రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులలో ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి కృష్ణమోహన్ రెడ్డి ,పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి ,యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ,మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు ,కొలిపర్తి మారుతీ కుమార్ ,కె.సురేష్, చింతలపూడి తిరుపాలు, రిజ్వాన్, జానీ, బి.ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పింఛన్లు అందజేసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మరాజు

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని కొండబొట్లవారిపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు నూతన పెన్షన్‌లు పంపిణీ చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు లబ్ధిదారులకు అందజేశారు. ప్రతి నెల విధిగా పెన్షన్ అందజేస్తూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన కట్టుబడి పనిచేస్తుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,బాపట్ల తాసిల్దార్ సలీమా ఎంపిడీఓ బాబురావు, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు వీర కొండలు, జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లం సరోజిని, ఉమ్మారెడ్డి వెంకటేష్, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## పింఛన్లు పంపిణీ చేసిన నల్లబోతుల

పామూరు, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పథకం పండుగలా మారింది. ఇనిమెర్ల గ్రామ టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లబోతుల తిరుపతయ్య లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు.కార్యక్రమాన్ని ఆయన కుమారుడు గ్రామ టిడిపి అధ్యక్షుడు నల్లబోతుల వెంకటేశ్వర్లు సమర్థంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజరైన లబ్ధిదారులు చంద్రబాబు ప్రభుత్వాన్ని కొనియాడారు.

## తృతీయ సోపాన్ పరీక్ష ప్రారంభోత్సవం






పెద్దారవీడు, మేజర్‌న్యూస్: కేంద్రీయ విద్యాలయ రాజంపల్లి ప్రాంగణంలో 2025, ఆగస్టు 1వ తేదీన తృతీయ సోపాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణా శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా, ఘనంగా నిర్వహించబడింది. ఈ శిబిరం నాలుగు రోజుల పాటు (ఆగస్టు 1 నుండి 4వ తేదీ వరకు) జరగనుంది. శిబిరంలో వివిధ పాఠశాలల నుండి వచ్చిన స్కౌట్స్, గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షెహదిత్ వెంకట త్రివినాగ్ (సబ్ కలెక్టర్), అతిథిగా బిఅన్నపురెడ్డి శంకర్ రెడ్డి(మెడికల్ ఆఫీసర్ చెట్ల మెట్ల), బ్రహ్మానంద రెడ్డి ప్రిన్సిపాల్ జేఎన్వి ప్రకాశం- 2 హాజరై, స్కౌట్స్, గైడ్స్ విద్యార్థులను ఉత్సాహపరిచారు. కార్యక్రమానికి ఆతిథ్యమిచ్చిన స్కౌట్స్ మాస్టర్, గైడ్స్ కాప్టెన్ శ్రీ, షెహదిత్ వెంకట త్రివినాగ్‌బి, పాఠశాల ప్రిన్సిపాల్ కర్తార్ సింగ్ గుజ్జర్, ఇతర ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కార్యక్రమానికి హాజరయ్యారు.కార్యక్రమం దీపప్రజ్వలన కార్యక్రమం అనంతరం బిఆర్‌వి కే స్వామి ఎల్‌ఓసి ఆధ్వర్యంలో ప్రామాణిక ప్రతిజ్ఞలతో కార్యక్రమానికి ఉత్సాహాన్ని పంచారు. ప్రధాన అతిథి ప్రసంగంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రాముఖ్యత, నైతిక విలువలు, సేవాభావం, క్రమశిక్షణ మరియు దేశభక్తిపై ప్రత్యేకంగా ప్రస్తావించారు. విద్యార్థులు చిన్న వయస్సులోనే నాయకత్వ లక్షణాలు, సామూహిక జీవన నైపుణ్యాలు అలవర్చుకోవాలన్న సందేశాన్ని ఇచ్చారు. ఈ శిబిరంలో విద్యార్థులకు పలు అంశాల్లో పరీక్ష నిర్వహించబడుతుందన్నారు. కృషిచేసే టీమ్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



## మండలంలో 90 శాతం పెన్షన్లు పంపిణీ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలో 90శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేసినట్లు ఇన్చార్జి ఎంపీడీఓ సానికొమ్ము సత్యం తెలిపారు. మండలంలో మొత్తం 6176 పెన్షన్లు ఉన్నాయన్నారు. నూతనంగా స్పౌజ్ పెన్షన్లు 116 మంజూరు అయినట్లు చెప్పారు. తాళ్లూరు, కొర్రపాటి వారి పాలెం, శివ రామ పురం గ్రామాలలో ఎంపీడీఓ పర్యటించారు. ఆయా కార్యక్రమాలలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, తాళ్లూరు యువ నాయకుడు ఇడమకంటి శ్రీనివాస రెడ్డి, కెవీ పాలెం సర్పంచి శ్రీదేవి, గ్రామ కార్యదర్శులు ఐవీ రమణా రెడ్డి, రవీంద్ర రెడ్డి, వేల్ఫేర్ అసిస్టెంట్స్ కోటి రెడ్డి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం ద్వారా ప్రభుత్వం అర్హులైన వారికి ఆర్థిక చేయూత అందిస్తోందని డ్రోమ పిడి విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని సోపిరాల గ్రామంలో ప్రభుత్వం విడుదల చేసిన సౌజ్ పెన్షన్‌లను మండల ప్రత్యేక అధికారి డ్రోమ పిడి విజయలక్ష్మి,మండల టీడీపీ అధ్యక్షుడు పోద వీరయ్య,మహిళలకు అందచేసారు. ఈసందర్భంగా పోద వీరయ్య మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి తోపాటు ప్రజాసంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మండల టీడీపీ అధ్యక్షుడు పోద వీరయ్య అన్నారు.మండలంలో భర్తను కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న 129 వితంతు మహిళలకు సౌజ్ పెన్షన్ కేటగిరీ పించన్లు అందించనున్నట్లు తెలిపారు. ఈ ఫించన్లుతో దైనందిన జీవితానికి భరోసా కల్పించి, మెరుగైన జీవనాన్ని సాగించడానికి తోడ్పడుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోద వీరయ్య ,సర్పంచ్ రాయని అత్మరావు,తుమ్మలపెంట జయరావు, సందు శ్రీనివాసరావు, మండల కార్యదర్శి అజాద్, చెరుకూరి రాఘవయ్య,ఇంచార్జి యంపిడివోపూర్ణచంద్రరావు, శిఖరం సూరిబాబు,గంట వెంకట నారాయణ,జిలాని, పల్లప్రోలు లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రప్రభుత్వం ఆగస్టునెలకు సంభందించిన పింఛన్లు అదేవిధంగా నూతనంగా మంజూరైన స్పౌజ్ పింఛన్లు పంపిణీ మండలంలోని కోవిలంపాడు పంచాయతీ పరిధిలో గ్రామటిడిపి అధ్యక్షుడు అమడసాని బాలకేశవరెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కోవిలంపాడు, శీలంవారిపల్లె, మిట్టపాలెం గ్రామాలలో సచివాలయ సిబ్బంది ఇంటింటికి తిరిగి లబ్దిదారులకు పింఛన్ నగదు అందజేశారు. ఈ సందర్భంగా బాలకేశవరెడ్డి పలువురు నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ప్రతినెలా ఒకటవతేదీ ఉదయాన్నే లబ్దిదారులకు పింఛన్లు అందజేసి ప్రజాసంక్షేమ ప్రభుత్వంగా సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా నిలిచినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రజాప్రతినిధులు, నాయకులు, సచివాలయ సిబ్బంది, పింఛన్లు లబ్దిదారులు పాల్గొన్నారు.

## విజయశ్రీలో పేదలకు వైద్యం



ఒంగోలు, మేజర్‌న్యూస్: దేవరకొండ సుబ్బయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ సోసైటి, విజయశ్రీ హస్పిటల నిర్వాహకులు డా.డి.వెంకటే శ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక 60 అడుగుల రోడ్డులోని విజయశ్రీ హస్పిటల్‌లో ప్రతి నెల 1 వ తారీఖున తెల్లరేషన్ కార్డు దారులకు 50శాతం రాయితీతో అందించే వైద్య పరిక్షలు 39 మంది ఉపాయోగించుకున్నారు. ఈ అవకాశన్ని ప్రతి నెల 1వ తారీఖున అందరూ ఉపాయోగించుకోవాలని డా.డి.వెంకటేశ్వర్లు కోరారు. దేవరకొండ సుబ్బయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటి ద్వారా ప్రతి నెల 1వ తారీఖున తెల్లరేషన్ కార్డు దారులకు 50శాతం రాయితీ, వికలాంగులకు ప్రతి రోజు ( గుర్తింపు కార్డుచూయించి ) 50శాతం రాయితీ కలదు, ప్రతి నెల 2వ శనివారం హెపటైటిస్ బి.సి వ్యాధులకు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు చేయబడును. హెపటైటిస్ బి వ్యాక్సిన్ రాయితీపై వేయబడునని తెలిపారు.

## దేవాలయాల్లో శ్రావణ శుక్రవారం పూజలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలం లోని తూర్పు గంగవరం వాసవి అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాసం రెండో శుక్రవారం సందర్భంగా ఆలయ పూజారి బెల్లంకొండ శ్రీనివాస్ అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు. అలాగే బొద్దికూరపాడు గ్రామంలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా శుక్రవారం రాత్రి ఆరు గంటల నుండి శ్రీ ధనలక్ష్మి అమ్మవారి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బాధితులకు నష్టపరిహారాన్ని మంజూరు చేయాలని వినతి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని శివరామపురం గ్రామానికి చెందిన అబోతు విమలమ్మ కు ఎస్సీ, ఎస్టీ కేసులో బాధితులకు ప్రభుత్వం నుండి రూ.9.50 లక్షలు నష్టపరిహారం మంజూరు అయినదని బాధితుల తరపున పోరాడిన దళిత నాయకులు నీలం నాగేంద్రం, దార అంజయ్యలు తెలిపారు. బాధితులతో కలసి శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌ను బివి రమణా రావును కలిసి త్వరగా మంజూరు అయిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. భూమి విషయంలో అదే గ్రామానికి చెందిన ఆలోకం హరిబాబు, చిన్నమ్మాయిలు విమలమ్మ పంటను నష్టపరచి, కులం పేరుతో దూషించారనే విషయమై మార్చి 2024న కేసు నమోదు అయినది. దీంతో ఎస్సీ, ఎస్టీ యాక్ట్ క్రింద రూ.9.50 లక్షలు మంజూరు అయినది. జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దార అంజయ్య, జనమాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నేడు ధర్నాకు ఉపాధ్యాయులు తరలిరావాలి

మార్టూరు, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టరేట్ వద్ద ప్యాప్టో ఆధ్వర్యంలో శనివారం జరిగే ధర్నా కార్యక్రమానికి జిల్లాలోనే ఉపాధ్యాయులు భారీగా తరలి రావాలని స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్యాప్టో రాష్ట్ర కోశాధికారి చింతల సుబ్బారావు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు అందరు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.